0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 259 విశాఖపట్నం, 30 జూలై 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

అభివృద్ధిలో కింగ్‌జార్జ్ ఆసుపత్రి

- అభివృద్ధికి 600 కోట్లు
- ఇప్పటికే 150 కోట్లతో పన్నులు పూర్తి
- 1100 కోట్లతో వివిధ దశల్లో పనులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం పై ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి విడదల రజిని వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డితో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి అదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం తూర్పు, విశాఖ దక్షిణ నియోజకవర్గాల వారీగా అభివృద్ధి, నియోజకవర్గ స్థాయి లో ఉన్న సమస్యలపై సమీక్షించినట్లు వివరించారు. ముఖ్యంగా రెవెన్యూ, జివిఎంసి, నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, ఇతర అంశాలపై సమీక్షించినట్లు ఆమె తెలిపారు. అభివృద్ధి పనులపై సమీక్షించగా ఇందులో కొన్ని పనులు పూర్తి కాగా

మరి కొన్ని పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల అంశాలు గూర్చి ప్రజలకు చేరువ చేయడం జరుగుతోందన్నారు. ఇంటింటికీ వెళ్ళి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించడం జరుగుతుందని వివరించారు. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతూ సంతోషిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గతంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండగా అవి కొనసాగుతూనే, ఈ యేడాది నుండి 5 వైద్య కళాశాలను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. చదువుల కోసం రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వెళ్లకుండా మన రాష్ట్రంలోనే చదువుకునే విధంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో వైద్య కళాశాలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉంటే ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైద్య కళాశాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖ జిల్లాను ఒక వైపు సంక్షేమంతో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం

(మిగతా 2లో)

జీవీఎల్‌కు ఘనస్వాగతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తమ సామాజికవర్గానికి ఓబీసీ రిజర్వేషన్లు కల్పించడానికి తీవ్రంగా శ్రమిస్తూ, పార్లమెంటులో సైతం సంబంధిత విషయం పై ప్రశ్నలు లేవనెత్తిన అనంతరం శనివారం విశాఖ చేరుకున్న ఎంపీ జీవీఎల్ కు శిష్టకరణ, సాండి సామాజిక వర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ లోఘనస్వాగతం పలికారు.గత19ప తారీఖున తమ సామాజిక వర్గ ప్రతినిధులు మరియు కళింగ వైశ్య నాయకులు జీవీఎల్ గారి ఆహ్వానం మేరకు ఓబీసీ సాధన నిమిత్తం ఢిల్లీ వెళ్లినప్పుడు వారందరినీ కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి నీ వీరేంద్రని, ఎన్‌సీబీసీ చైర్మన్ హన్స్ రాజ్ అహిర్ ను ఒకేరోజు కలిపి వారికి ఆయా సామాజిక వర్గ నేపథ్యాలు వివరించి వారికి ఓబీసీ సాధనకు మార్గం సులభతరం చేసినందుకు వారందరూ జీవీఎల్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ చేశారు.ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ 2019లో ఎన్సీబీసీ ఏర్పడినప్పటికీ ఇప్పటివరకు ఏ కులానికి కూడా ఓబీసీ జాబితాలో చేర్చబడటం జరగలేదని అందుకు అవసరమైన పూర్తి చర్యలు చేపట్టి పై సామాజిక వర్గాలను కచ్చితంగా ఓబీసీలో చేర్చే విధంగా పూర్తిస్థాయి ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సామాజిక వర్గ నేతలు వారికి ధన్యవాదాలు తెలుపుతూ తమ సామాజిక వర్గానికి న్యాయం చేసే ప్రక్రియలో జివిఎల్ ముందున్నందుకు వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి పర్యావరణ దినోత్సవం సందర్భంగా డైమండ్ పార్క్ సెంటర్‌లో భారత దేశం లొ 30 వేల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తున్న ఉత్తర ప్రదేశ్ చెందిన మోహిత్ నిరంజన్ కి మద్దత్తు తెలుపుతూ కన్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సభ్యులు అవగాహన సదను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం నికి ముఖ్య అధితి గా పోలుగోనా కన్యూమర్ కోఆర్డినేషను కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ చాప్టర్ అధ్యక్షులు గోవింద్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం నివారణ చేద్దాం" పర్యావరణం అంటే ప్రకృతి వరం పర్యావరణం ను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ ఈ పృథివిలో నీరు గాలి భూమిని కలుషితం కాకుండా మన బాధ్యతగా ముందు తరాల వారికి అందిద్దాం. పర్యావరణం మనం రక్షిస్తే పర్యావరణం మనల్ని రక్షిస్తుంది.

చెట్లు ప్రగతికి మెట్లు చెట్ల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. చెట్లు వాతావరణంలోని ఉష్ణోగ్రతను తగ్గించి వర్షాలు కురిపిస్తాయి." పిల్లలకు అన్నులు అంతస్తులు ఇవ్వకుండా బతుకుతారు కానీ ఆక్సిజన్ లేకుండా బ్రతకలేరు చెట్లను పెంచండి పర్యావరణాన్ని రక్షించండి.ఈ సందర్భంగా పర్యావరణ పై ప్రచారం కార్యక్రమం చెపట్టిన మోహిత్ నిరంజన్ ని సన్మానం జరిగింది ఈ కార్యక్రమం లొ సీసీఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఎస్ రామకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వానికి మరో పేరు: కంచర్ల

విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచర్ల అచ్యుతరావు గారు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు అందులో భాగంగా తూర్పు నియోజకవర్గం లో వికలాంగుల సేవా కార్యక్రమంలో మొదటి విడతగా వికలాంగుల కుటుంబ పోషణకై ఎవరి మీద ఆధారపడకుండా వారికి సొంతంగా స్వయం ఉపాధి కల్పించడానికి ఆర్థికంగా సహాయం అందజేశారు.....వారికి నచ్చిన వ్యాపారం చేసుకుంటూ ఎటువంటి అవసరం వచ్చినా మా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని మాటిచ్చారు.....

ఈ కార్యక్రమంలో వికంగుల సొసైటీ సంఘం ప్రెసిడెంట్ గారు రామరాజు గారు మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయం చేసిన గౌరవనీయులు శ్రీ కంచర్ల అచ్యుతరావు గారికి మాకు వికలాంగుల సంఘం తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం జన్మజన్మల రుణపడి ఉంటాం.. అలాగే మాలాంటి వికలాంగులకు పేదలకు వృద్ధులకు పిల్లలకు ఎటువంటి అవసరం వచ్చిన ఈ యొక్క ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ మాకు అండగా ఉంటుందని శ్రీ కంచర్ల అచ్యుత రావు గారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆ యొక్క దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నా%శీ%...అలాగే ట్రస్ట్ తరపున జోగాడ జగన్ అనారోగ్య కారణంగా 8 సంవత్సరాల నుండి మంచం మీద నుంచి లేవని పరిస్థితిలో ఉన్నారు.. వాళ్ల కుటుంబానికి పింఛన్ తో పాటు వాళ్ళ పెద్ద కుమార్తె చదువు నిమిత్తం ఇంటర్మీడియట్ కు ఫీజు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ తరపున అందించారు....

ఈ కార్యక్రమంలో వికలాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ రామరాజు గారు తిరుమల రావు ట్రస్ట్ సభ్యులు. సుధీర్ కుమార్,నాగరాజు,పొట్టి అప్పారావు, సాగర్, ధనరాజ్, నాని, పాల్గొన్నారు.

పురందేశ్వరిపై రోజా మండిపాటు

దగ్గుబాటి పురందేశ్వరి ఏ పార్టీకి అధ్యక్షురాలు? ఆమె బీజేపీ అధ్యక్షురాలా? టీడీపీకి అధ్యక్షురాలా? ఇదే డౌట్‌గా ఉంది.' అంటూ మంత్రి ఆర్కే రోజా అనుమానం వ్యక్తం చేశారు. తాజాగా తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించిన మంత్రి ఆర్కే రోజా.. వైఎస్ జగన్ సీఎం అయ్యాక క్రీడాకారులు రాష్ట్రమంతా సంబరాలు చేసుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 'ఆదుదాం ఆంధ్రా' నినాదంతో రాష్ట్రమంతా పండుగ జరుగబోతోందన్నారు. ఇదే సమయంలో ఇటీవల బీజేపీ అధ్యక్షురాలి నియామకం అయిన పురందేశ్వరిపై విమర్శలు గుప్పించారు. ఆమె తీరును తప్పుపట్టారు. పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలా? టీడీపీకి అధ్యక్షురాలా? అన్న డౌట్ వస్తోందన్నారు. రాష్ట్ర చేసిన అప్పులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నది తప్పా? లేక బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి చెబుతున్నది అబద్ధమా? అనేది క్లారిటీ ఇవ్వాలన్నారు. చంద్రబాబు చేసిన అప్పుల కంటే తమ ప్రభుత్వం చేసిన అప్పులు చాలా తక్కువ అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారని గుర్తు చేశారు రోజా. చంద్రబాబును సీఎం చేయాలన్న ఆలోచనలో పురందేశ్వరి ఉన్నారని విమర్శించారు. బాబు మాదిరిగానే ఆమె కూడా

(మిగతా 2లో)

నేడు ఆదిలీల ఫౌండేషన్ రక్తదాన శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఢిల్లీకి చెందిన ఆదిలీల ఫౌండేషన్ ఆదివారం ఉదయం నగరంలోని జిల్లాపరిషత్ జంక్షన్ వద్దగల రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ ఆదివారాయణ తెలియజేశారు. ఆదిలీల సంస్థ దశాబ్దకాలంగా ఢిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

జగన్ పాలన చూసి ఓర్వలేకపోతున్నారు

ఏపీ బీజేపీ పగ్గాలు అందుకున్న దగ్గుబాటి పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయిందంటూ పురందేశ్వరి చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు.

ఏపీలో జగన్ పాలన చూసి ఓర్వలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారని బొత్స మండిపడ్డారు. జగన్

(మిగతా 2లో)

ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముంచంగిపుట్టు మండలం సేలూమ్ కొండపై శ్రీశ్రీశ్రీ వరాహ నృసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త గౌరవ వైవి సుబ్బారెడ్డిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ వైస్చైర్మన్ జల్లిపల్లి సుభద్ర కోరారు. విశాఖ సర్క్యూట్ హౌస్‌లో శనివారం లిసుబ్బారెడ్డిని గారిని లిజల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులులి ప్రత్యేకంగా కలిసి ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ముంచంగిపుట్టు మండలం సెల్లూమ్ కొండపైన దాతలు నిర్మాణానికి మూడు ఎకరాలు ఇచ్చినటువంటి విషయాన్ని సుబ్బారెడ్డికి ఈ సందర్భంగా వివరించినట్లుగా సుభద్ర తెలిపారు. అక్కడ ఆలయ నిర్మాణానికి ఉన్నటువంటి అవకాశాలన్నింటిని సవివరంగా సుబ్బారెడ్డికి తెలియజేశారు. లిసుభద్ర గారులి అందజేసిన ఆలయ నిర్మాణానికి సంబంధించిన పత్రాలు అన్నిటినీ పరిశీలించి ఆయన సానుకూలంగా స్పందించారు. తిరుమల తిరుపతి

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

అభివృద్ధిలో కింగ్‌జార్జ్ ఆసుపత్రి

జరిగిందన్నారు. కింగ్ జార్జి ఆసుపత్రి 600 కోట్లతో నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెజిహెచ్ ను 11కోట్ల వ్యయంతో జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్థానిక పార్క్ హాస్పటల్ సమీపంలో సుమారు 600 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రహేజా గ్రూపునకు చెందిన ఇనార్బిట్ మాల్ మరియు 135 కోట్లు రూపాయలతో చేపడతున్న జివిఎంసి అభివృద్ధి పనులకు ఆగస్ట్ 1న ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై సమీక్షలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్, జాయింట్ కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. తూర్పు, దక్షిణ నియోజకవర్గాల శాసన సభ్యులు, ఇన్ చార్జ్ లు, కార్పొరేటర్లతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ, జివిఎంసి, నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, ఇతర అంశాలపై సమీక్షించినట్లు చెప్పారు. వీధి లైట్లు, శానిటేషన్ తదితర అనేక అంశాలు చర్చలో వచ్చాయన్నారు. ప్రజా ప్రతినిదులు లేవనెత్తిన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. సౌత్ కి సంబంధించిన రోడ్లు, మెడికల్ సౌకర్యం,తూర్పు నియోజకవర్గంలో మత్స్య కారులు సమస్యలు తదితర సమస్యలు పై చర్చించడం జరిగిందన్నారు. పూర్తి అయిన పనులు, పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న రెవెన్యూ సమస్యలుపైన చర్చించినట్లు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి రాబోయే రెండు మూడు నెలల్లో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ విలేఖరుల సమావేశంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు, ఎమ్మెల్సీ వంశీ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరిపై రోజా మండిపాటు

అబద్ధాలు చెబుతోందని విమర్శించారు మంత్రి రోజా. ఇకనైనా పురందేశ్వరి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు చెప్పారు. విభజన చట్టంలో రాష్ట్రానికి రావలసిన వాటి కోసం, ప్రత్యేక హోదా కోసం పురందేశ్వరి పోరాడితే రాష్ట్ర ప్రజలు హర్షిస్తారన్నారు.

అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ గుర్తుకురాని చంద్రబాబు.. ఇప్పుడు నదులు అనుసంధానం అంటూ లెక్చరర్ లా పాటలు చెప్పున్నారని దుయ్యబట్టారు మంత్రి రోజా. 14 ఏళ్లుగా సీఎంగా ఉన్నపుడు నదుల అనుసంధానం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు మంత్రి. ఇక 9 ఏళ్ల క్రితం పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్.. తన పార్టీని ప్యాకేజి పార్టీగా మార్చేశారని సెటైర్లు వేశారు మంత్రి రోజా. వాళ్లకి, పిళ్లకు ఓటు వేయమని చెప్పడం తప్ప పోటీ చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఆయన సమయం అంతా చంద్రబాబుకు ఓటు వేయమని చెప్పడానికే సరిపోతోందని విమర్శించారు.

జగన్ పాలన చూసి ఓర్వలేకపోతున్నారు

చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పురందేశ్వరికి కనిపించడంలేదా... అసన్సి పదిలేసి ఏపీ అప్పుల్లో ఉందని వ్యాఖ్యానించడం సమంజసమేనా? అని బొత్స ప్రశ్నించారు.

ఓ బీజేపీ ఎంపీ పార్లమెంటులో మాట్లాడుతూ, అప్పుల్లో ఏపీ ఏడో స్థానంలో ఉందని చెబుతున్నారు... మరి మిగిలిన ఆరు రాష్ట్రాల గురించి మీరు ఎందుకు మాట్లాడడంలేదు? బీజేపీ పాలిత రాష్ట్రాల అప్పుల గురించి ఎందుకు మాట్లాడరు? అంటూ బొత్స నిలదీశారు.

ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించండి

దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో ఆలయ నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేయిస్తానని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి హామీ ఇచ్చినట్లుగా జెడ్పీ వైస్చైర్మన్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోతేరు సంత వద్ద నిరసన కార్యక్రమం



అరకు వ్యాలీ, (విశాఖ సమాచారమ్): శనివారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైర్ పర్సన్ పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకే అరకు వ్యాలీ మండలము లోతేరు సంత వద్ద. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి గారు పార్లమెంట్లో బోయ, బెంకు. ఒరియా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బీసీ.(ఎ) కులస్తులను గిరిజన జాబితాలో కలపాలని పార్లమెంట్లో ప్రస్తావించడం చాలా దుర్మార్గమని దీనివలన నిజమైన. గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయులకు రాజకీయ నాయకులకు గిరిజన ప్రజాప్రతినికి చాలా అన్యాయం జరుగుతుంది పార్లమెంట్లో ప్రస్తావించిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి ఉపసమరించుకోవాలన. ఆదివాసి.కాంగ్రెస్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ తెల్ల గంజి సోమేశ్వరరావు నాయకుడు డిమాండ్ చేశారు. ఆదేవిధంగా గిరిజన ఎంపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు రాజన్న దొరగారు గిరిజన ఎమ్మెల్సీ కుంభ రవి బాబు గారు అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్గుణ గారు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గారు ఇతర గిరిజన ఎమ్మెల్యేలు తక్షణమే దీని పైన పెదవిపలిని. గిరిజన హక్కులు చట్టాల కోసం పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. గిరిజన ఎం.పి.పి.లు .జడ్పిటిసిలు గిరిజన వైసీపీ నాయకులు ఇప్పటికైనా మేల్కొని గిరిజన హక్కులు చట్టాలు భంగం కలిగితుంది . వైసిపి నాయకులు ఇప్పటికైనా మేల్కొని భజన బృందాన్ని మానుకొని తక్షణమే వైసిపి వైరస్ నుండి బయటకు రండి ఆదివాసి హక్కులు చట్టాలను కాపాడుకుందాం పోరాటానికి ముందుకు రండి అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలు టిడిపి. జనసేన. బిజెపి పార్టీ నాయకులు గిరిజన నాయకులు తక్షణమే స్పందించి మీ అభిప్రాయాలను తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పొంగి గంగాధర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.పి.చిన్నస్వామి జంపారంగి వెంకట బాబు. . కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు

ఎవరూ ఎక్కడకూ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రజలకు తమ గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని.. ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర టీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం, శలపాక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక కార్యక్రమంలో రాష్ట్ర టీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక కార్యక్రమంలో రేషన్ కార్డులు, కుల, ఆదాయ, సీసీఆర్సీ కార్డులు తదితరాలకు సంబంధించి 1,003 మందికి సర్టిఫికెట్లు, పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కులం, మతం, వర్గం, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హత ఒక్కటే ప్రాతిపదికగా, అత్యంత పారదర్శకంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని.. ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలు, సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే చేసి తీసుకున్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించి జగనన్న సురక శిబిరంలో కుల, ఆదాయ తదితర సర్టిఫికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, సీసీఆర్సీ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 99 శాతానికి పైగా లబ్ధిదారులకు పథకాలు సంతృప్తికర స్థాయిలో అందించడం జరిగిందని.. ఇంకా ఎవరైనా అర్హత ఉండి, పథకాలు అందకపోతే వారిని కూడా గుర్తించి, పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. జగనన్న సురక కార్యక్రమం సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ.. గ్రామ ప్రజలకు వై.ఎస్.ఆర్.చేయూత, వై.ఎస్.ఆర్. ఆసరా, వై.ఎస్.ఆర్. కాపునేస్తం, జగనన్న అమ్మ ఒడి తదితర పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ వి.సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి మురళి, ఎంపీటీసీ రామేష్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రత్నరాజు, సర్పంచ్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆగష్టు 1న రంగసాయి నాటక సంఘం 13వ వార్షికోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రఖ్యాత రంగస్థల నటుడు, దర్శకుడు, రచయిత, బాల నట శిక్షణ-ప్రదర్శనలలో అద్వితీయ ఖ్యాతి పొందిన లినవరస మూర్తిలి కి లిసురభి బాబ్జి రంగ స్థల సేవా పురస్కారంలి ప్రధానం చేస్తున్నారు. దశాబ్దాలుగ నాటక రంగ ప్రదర్శనలకే అంకితమైన సురభి కుటుంబం వారికి అన్ని తానే అయ్యి లిసురభిలి నాటకంకు ప్రఖ్యాతి, ప్రభ, దిశ నిర్దేశం , వెలుగు వైభగం తెచ్చిన మహోన్నత సురభి నాటక కర్మ కర్త క్రియ బాబ్జి అంటేఅతిశయోక్తికాదు. ప్రపంచ వ్యాప్తంగా సురభి నాటకం విస్తరిల్లి, శోభిత రంజిత విశ్వవ్యాప్త జనరంజకమై విరాజిల్లుతోంది సురభి నాటకం అంటే మురిగిపోయిన ఆ కళామతల్లి మురిపెంగా గర్వంగా చెప్పుకుంటుంది అందుకు కారణం నా సురభి బాబ్జియేనని. అంతటి ఉత్కృష్ట లిసురభిలి నాటక తేజం లిబాబ్జిలి పేర అదే నాటక రంగ విశేష కృషీవలురైన వారికి ఆయన పేర పురస్కారం ఇచ్చి రేపటి తరానికి స్ఫూర్తి ప్రదాతలను సిద్ధం చేయాలని తలపోసారు బాదంగీర్ సాయి. నాలుగు పదుల చిన్న ప్రాయుడు, ఓ పక్క పూర్వపు సంప్రదాయ నాటకం కూ,ఇటు మోడరన్ థియేటర్ గ చెప్పుకునే కొత్త బరవడితో కూడిన అధునిక నాటకం కొత్త పుంతల తీరూ, నాటకం అంతిమ లక్ష్యం లిసినీమాలి అనుకునే తరానికి వారధిగ ఉంటూ నటన, నట శిక్షణ, కల్పన, రూపకల్పన, అభినివేశంతో కూడిన పరిపక్వ ప్రజ్ఞాపాటవ పరిణతి సంపన్నుడు లినవరస మూర్తిలి. సురభి నాటక మహోన్నత ఉత్కృష్ట నిత్య కృషీవల జగత్ ఖ్యాత విశ్వంభలా శోభిత లబ్ధ ప్రతిష్టులు సురభి బాబ్జి పేర తల పెట్టిన పురస్కార గ్రహీత వర్ధమాన నాటక-టెండితెర-బుల్లితెర-యూట్యూబ-ఓటీటీ-ఇతర సోషల్ మీడియా మాధ్యమిక రూప కర్తల స్ఫూర్తి, దీప్తి, నిర్దేశకులూ, స్పాంటేనియస్, క్రేజ్ కోర్పు వంటి ప్రక్రియలతో మేటిగ నిలిచి టాప్ గ ఉన్న లినవరస మూర్తిలి ని సురభి బాబ్జి అత్యున్నత నాటక పురస్కార గ్రహీతగ బాదంగీర్ సాయి ఎంపిక చేశారు.

రంగసాయి నాటక సంఘం లి13 వ వార్షికోత్సవ వేడుకల నులి పురస్కరించుకొని ఆగష్టు 1న మంగళవారం సాయంత్రం 6 గంటలకు విశాఖ పౌర గ్రంథాలయం లో నిర్వహించే ప్రత్యేక వేడుక లో సురభి నాటక ప్రాభవ కృషీవలుడు పద్మశ్రి రేకందార్ నాగేశ్వరరావు (లిసురభి బాబ్జిలి) పేరున లిసురభి రంగస్థల సేవా పురస్కారంలి అందజేస్తున్నారు. రంగస్థల నటుడు, దర్శకుడు,నాటక రచయిత, నట శిక్షకుడు ప్రయోక్త నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, నిరంతరం నాటకం గురించే పరితపించే పి.వి. రమణమూర్తి (నవరస మూర్తి) కి ఈ పురస్కా రాన్ని అందజేయడం ఔత్సాహికవేత్తలలో స్ఫూర్తిని నింపగలదని రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయి అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో స్థానిక కళాకారుల ఏక పాత్రాభినయం ప్రదర్శనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రంగస్థల ప్రముఖులు, నగర ప్రముఖులు పాల్గొనే ఈ కార్యక్రమంలో విశాఖ నగర రంగస్థల కళాకారులు, సురభి అభిమానులు అందరూ విచ్చేయాలని కార్యక్రమ రథసారథి, సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు కోరారు.

పంచాంగం
ఆదివారం 30-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : శు. ద్వాదశి ఉ. 06.54
నక్షత్రం : మూల రా. 07.48
వర్జ్యం : సా. 06.17 ల 07.47

మణిపూర్ ఘటనపై బిఎస్పీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): మణిపూర్ ఘటనకు నిరసనగా బహుజన సమాజ్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో అఖిలపక్షం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టా నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మణిపూర్ చిన్నుకు దుర్మార్గాన్ని ఖండిస్తూ బాధితులకు సంఘీభావంగా నిరసన కార్యక్రమంను మణిపూర్‌లో రెండు నెలలకు పైగా జరుగుతున్న హింసకాండ అక్కడబిజెపి ప్రభుత్వమే నడిపిస్తుందని భారత జాతీయ మహిళా సమాఖ్య నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి చేసిందని తెలిపారు. ఇది మత హింస కాదని కేవలం రెండు మతాల మధ్య హింసాహిత పోరాటం కాదని ఇందులో భూమి వనరులు లాంటివని, కార్పొరేట్ సంస్థలకు దూచిపెట్టడానికి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడానికి బిజెపి ప్రభుత్వం వెనుకుండి నడిపిస్తుందని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని దోచుకోవడానికే ఇందులో ప్రధాన అంశాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. ముస్లిం క్రైస్తవులను దేశం నుండి పారద్రోలి హిందూ ఓటులో మరలా ప్రభుత్వం రావడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పండతుందని పెద్దలు అన్నారు. దాదుల్లో ఆర్ఎస్ఎస్, బిజెపి మిలిటెంట్లు పాల్గంటున్నారని తెలిపారు. అమాయకులైన గిరిజన తెగ ప్రజలను మతోన్మాదులు క్రూరమృగాల మాదిరిగా ప్రవర్తించి చిత్రహింసలు పెట్టి మానభంగాలు చేసి ఆడబిడ్డలను అన్యాయంగా అక్రమంగా చరసి చంపేశారన్నారు. వీరిని కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఆగస్టు 2 ఉదయం 9 గంటలకు ఆర్డీవో కార్యాలయం వద్ద 24 గంటల నిరాహారదీక్ష చేపడతామని, అనంతరం భారీ ర్యాలీ నిర్వహిస్తామని అఖిలపక్ష నాయకులు వెల్లడించారు. ఈ దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అక్కడ ప్రజలు శాంతి, సామరస్యతలు ఏర్పరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, బాధితులకు నమ్మకం కలగాలన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని రెండు తెగల ప్రజలకు ఒకే విధంగా భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న, సిపిఐ నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, సిపిఎం నాయకులు అడిగర్ల రాజు, ప్రజాబంధు పార్టీ నాయకులు ప్రసాదు, బహుజన ఐక్యవేదిక నాయకులు కొల్లి గంగాధర, ఐద్వా సభ్యులు గౌరీ, కెవి.సూర్యప్రభ, త్రిమూర్తులరెడ్డి, గురుబాబు, సాపిరెడ్డి నారాయణమూర్తి, విధవ నాయకులు చీప్ అడ్వైజర్ ఎల్లాజి, ఎల్‌వి.రమణ, రాధాకృష్ణ, మైనార్టీస్ సంఘాల నాయకులు సువర్ణ రాజు, పాలు, సూరిబాబు, పాపారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరం

విజయనగరం: న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అకుల వెంకట శేషసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, జిల్లా బార్ అసోసియేషన్ సహకారంతో స్థానిక తోటపాలెం సాయి బాలాజి పంక్షన్ హాలులో వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ, కొత్త చట్టాలు, కొత్తకొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై ఫృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు అవగాహన కల్పించే లక్ష్యంతో సెమినార్‌ల నిర్వహణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర బార్ కౌన్సిళ్లు అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఇలాంటి సెమినార్‌లను తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సెమినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ మాట్లాడుతూ, సెమినార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి సెమినార్లను తరచుగా నిర్వహించాలని కోరారు. ప్రతిరోజూ వివిధ కోర్టుల్లో సరికొత్త తీర్పులు వస్తుంటాయని, వాటిపై దృష్టి పెట్టాలని, అధ్యయనం చేయాలని సూచించారు. జడ్జీలుగా ఎంపికయ్యేవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉంటోందని అన్నారు. వీరు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని కోరారు. దీనికోసం ఆంగ్ల దినపత్రికలను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. న్యాయవాదులు తమవద్దకు వచ్చే కక్షిదారులనుంచి పూర్తి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ, విజయనగరం జిల్లా కళలకు పుట్టినిల్లు అని, న్యాయవాదుల్లో కూడా ఎంతోమంది కళాకారులు ఉన్నారని అన్నారు. న్యాయవాద వృత్తిలో కూడా ఎంతో అనుభవం ఉందని, పేరుప్రఖ్యాలుతు పొందారని చెప్పారు. ఇలాంటి సెమినార్‌ల వల్ల న్యాయవాదుల్లో నేర్చుకోవాలన్న స్ఫూర్తి రగులుతుందని అభిప్రాయపడ్డారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనలో, రాజ్యాంగాన్ని రూపొందించడంలో న్యాయవాదులు గణనీయమైన పాత్ర పోషించారని, వారి గొప్పతనాన్ని, స్ఫూర్తిని నేటి తరం న్యాయవాదులు కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, న్యాయపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన కల్గించేందుకు ఇటువంటి సెమినార్‌లు దోహదం చేస్తాయని అన్నారు. యువ న్యాయవాదులకు, న్యాయ విద్యార్థులకు ఇవి చాలా ఉపయోగపడతాయని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాదులనుంచి కూడా యువ న్యాయవాదులు ఎంతో నేర్చుకోవాలి ఉందన్నారు.

అనంతరం జరిగిన సెమినార్‌లో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. వివిధ న్యాయపరమైన అంశాలు, చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. జిల్లా బార్ అసోసియేషన్‌కు విరాళాలు అందజేసిన న్యాయవాదులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ కె.రామ జోగేశ్వరరావు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎ.రామిరెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ దామోదర రామ మోహనరావు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు జిల్లా న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, వివిధ బార్ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 30-07-2023

ప్రైవేటు బ్యాంకుల అసలు కథ

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులు, అంటే, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్ డి ఎఫ్సి బ్యాంక్, మరియు యాక్సిస్ బ్యాంక్ - ఈ మూడు బకప్పుడు ప్రభుత్వ బ్యాంకులు, కానీ వీవి నరసింహారావు గారు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్న ఆర్థిక డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ మూడింటిని విక్రయించారు అని !

ఐసిఐసిఐ యొక్క పూర్తి పేరు ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. ఇది భారత ప్రభుత్వానికి చెందిన ఒక సంస్థ. ఇది పెద్ద పరిశ్రమలకు రుణాలు ఇచ్చేది.

క్షణంలో, ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ దీనిలో ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరణ చేయించి అమ్మి, ప్రైవేటుగా మార్చారు మరియు దీనికి ఐసిఐసిఐ బ్యాంక్ అని పేరు పెట్టారు!

హెచ్డిఎఫ్సి బ్యాంక్ యొక్క పూర్తి పేరు ఈనాటికీ హౌసింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. ఇది మధ్యతరగతి పౌరులకు తక్కువ వడ్డీకి గృహ రుణాలు అందించే భారత ప్రభుత్వ సంస్థ.

నరసింహారావు గారి ప్రభుత్వ హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్న డాక్టర్ మన్మోహన్ సింగ్, "ప్రభుత్వ ఉద్యోగం పాలన చేయడమే, గృహ రుణాలు అమ్మడం కాదు!ప్రభుత్వ పని ప్రభుత్వాన్ని నడపడం, బ్యాంకులను నడపడం లేదా రుణాలు ఇవ్వడం కాదు!" అని ఈ సంస్థను అమ్మేశారు.

క్షణంలో, ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ లో ప్రభుత్వ వాటాలను అమ్మారు! అది ఒక ప్రైవేట్ రంగ బ్యాంకుగా మారింది!

మరో ఆసక్తికరమైన కథ యాక్సిస్ బ్యాంక్ ది!

ఇది భారత ప్రభుత్వ సంస్థగా ఉండేది, దాని పేరు యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా. చిన్న మొత్తాల పొదుపులను ప్రోత్సహించడానికి ఈ సంస్థ ఏర్పడింది.

ఆర్థిక మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ "చిట్ ఫండ్ స్కీమ్లు అమలు చేయడమే ప్రభుత్వాల పని కాదు!"క్షణంలో అది అమ్ముడైంది! ఇంతకుముందు దీనికి యుటిఐ బ్యాంక్ అని పేరు పెట్టారు, తరువాత దీనికి యాక్సిస్ బ్యాంక్ అని పేరు పెట్టారు!

అదేవిధంగా ఈ రోజు ఐడిబిఐ బ్యాంక్ ఉంది, ఇది ఒక ప్రైవేట్ బ్యాంక్! ఒక సమయంలో ఇది భారత ప్రభుత్వ సంస్థగా ఉండేది, దీని పేరు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా! పరిశ్రమలకు రుణాలు ఇవ్వడం దీని పని. కానీ డాక్టర్ మన్మోహన్ సింగ్ దీనిని కూడా అమ్మారు! మరియు నేడు అది ఒక ప్రైవేట్ బ్యాంకుగా మారింది!

భారతదేశానికి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ఎవరు తీసుకువచ్చారు? మీకు తెలుసుకోవాలి అనుకుంటే ఒక సారి గూగుల్ చేయండి!

నరసింహారావు గారి హాయం లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్లమెంటులో "maximum government..less governance" అనే నినాదం తెచ్చారు.

"ప్రభుత్వ పని వ్యాపారం చేయడమ కాదు, ప్రభుత్వ ఉద్యోగం మంచి పాలన ఇవ్వడమే! అలాంటి వాతావరణం ఇవ్వాలి, తద్వారా దేశ పౌరులు ఈ పనులన్నీ చేయగలరు" అని ఆయన అన్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ "టోల్ టాక్స్ పాలసీ" ను మొదటిసారిగా తీసుకువచ్చారు! అనగా "ప్రైవేట్ సంస్థల ద్వారా రహదారులను నిర్మించండి మరియు ఆ సంస్థలను టోల్ టాక్స్ వసూలు చేయడానికి అనుమతించండి! అని"

డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదట "విమానాశ్రయాల ప్రైవేటీకరణ" ను ప్రారంభించారు, %ణవక్రిష్టజ% °ల్లీకి చెందిన "ఇందిరా గాంధీ విమానాశ్రయం" ను వాణిజ్యపరంగా నడపడానికి జిఎంఆర్ గ్రూప్ కు ఇచ్చారు!

కానీ ఈ రోజు మోడీ వ్యతిరేకులు, "మోడీజ ఏదైనా ప్రభుత్వ రంగ వాటా ఉపసంహరణ చేయగానే దానిని తన స్నేహితులకు అమ్మారు!" అని దుష్ప్రచారం మొదలుపెడతారు.

మోడీ వ్యతిరేకుల భాషలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చేస్తే - పెట్టుబడులు ??? అదే పని మోడీ చేస్తే - దేశాన్ని అమ్మారు !! అని బుర్ర లేని ప్రచారం.

డాక్టర్ మన్మోహన్ సింగ్ 2009-10లో 5 ప్రభుత్వ సంస్థలను అమ్మారు!

1. HPC లిమిటెడ్ .
2. OIL - ఆయిల్ ఇండియా లిమిటెడ్
3. NTPC - నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్
4. REC - గ్రామీణ విద్యుదీకరణ సంస్థ
5. NMDC- జాతీయ ఖనిజ అభివృద్ధి సంస్థ!

మన్మోహన్ సింగ్ 2009 నుంచి ప్రభుత్వరంగ సంస్థలలో క్రమక్రమంగా వాటాలను విక్రయిస్తు వచ్చారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ 2010-11లో 6 ప్రభుత్వ సంస్థలను అమ్మారు!

1. SJVN - సత్లుజ్ జల్ విద్యుత్ నిగం లిమిటెడ్బీ
2. EIL - ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్బీ
3. CIL - కోల్ ఇండియా లిమిటెడ్బీ
4. PGCIL - పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాబీ
5. MOIL - మాంగనీస్ ఒరే ఇండియా లిమిటెడ్ .బీ
6. SCI - షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా!

డాక్టర్ మన్మోహన్ సింగ్ 2011-12లో మరో 2 ప్రభుత్వ సంస్థలను అమ్మారు!

1. PFC - పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్బీ
2. ONGC - ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్!

2012-13లో డాక్టర్ మన్మోహన్ సింగ్ మరో 8 ప్రభుత్వ సంస్థలను అమ్మారు!

ఈస్ట్ కోస్ట్ రైల్వే,

టెండరు నం. WAT-RSO-TENDER-06-2023

పని పేరు: జర్రంపల వాణిజ్యగ్రామ్ (తమలేరు) NH ఇయర్ RDSO స్పెసిఫికేషన్ నం. AAR M-916 -516కు ప్రతిపాదించిన 10 టి.గ్రా వాటర్ ప్లాన్ సంచులలో సరఫరా చేయుట మరియు పూరింగ్ పాయింట్ /OEC, DYD, స్టీమ్ ఇన్జెక్షన్లను, సెంచాలాలం వాక్ మరియు జాబలపూర్ వద్ద డీజిల్ మరియు ఎలక్ట్రికల్ లోకోమోటివ్ ఇయర్ పెట్టెలలోకి సంప్రుపను 381 రోజుల కాలంపాటు రోంధ్ ఏ ఇక్షే నిర్వర్తించుట.

ప్రాక్కలేత విలువ: ₹ 67,70,694.56, బయానా: ₹ 1,15,400/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-. పూర్తి చేయు కాలం: 381 రోజులు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 14.07.2023

టెండరు మూసివ్వు తేదీ మరియు సమయం: 04.08.2023 కి 1600 గంటలు.

ఈ టెండరుకు మొత్తంగా అర్హత అనుమతించారు మరిన్ని వివరాలకు దయచేసి కలవండి.

ఇ-టెండరు డాక్యుమెంట్లు పూర్తి సమాచారం లభించు వెబ్సైట్ http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జి.సి.టి.), వాల్తేరు

PR-399/O/23-24

చిట్ ఫండ్ కంపెనీ నిర్లక్ష్యం

కన్స్యూమర్ డిస్పుట్స్ ఫోరమ్‌ని ఆశ్రయించిన కస్టమర్

హైదరాబాద్, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చిట్ కంపెనీలు కస్టమర్లకు చుక్కలు చూపెడుతున్నాయి. సకాలంలో కిస్తీలు కట్టినా చిటీ డబ్బు ఇవ్వకుండా నరకం చూపెడుతున్నాయి. దింతో గత్యంతరం లేక బాధితులు సిటీ కన్స్యూమర్ డిస్పుట్ కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ తరహాలోనే హైదరాబాద్‌కి చెందిన నారాయణ రెడ్డి వాయిది అనే ప్రైవేట్ చిటీ కంపెనీలో లిలక్షలు చిటీ చేసాడు. నెలకు 15వేలుగా 40నెలలు కట్టాడు. 2018 ఏప్రిల్ లో ప్రారంభం అయిన చిటీ జులై 2012లో ముగిసింది. నారాయణ్ రెడ్డి చిటీ ఎత్తివస్తుం ఆయనకు రావాల్సింది 5లక్షల 25వేలు. కానీ నారాయణ్ రెడ్డి కి ఇప్పటి వరకు వాయిది చిట్ సంస్థ కేవలం 2.5లక్షలు మాత్రమే చెల్లించి మిగతా డబ్బులు ఇవ్వకుండా చేతులు ఎత్తిసింది. గత ఏడాదిగా చిటీ డబ్బుల కోసం కంపనీ చుట్టూ తిరుగుతున్న వాయిది చిటీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఇక గత్యంతరం లేక బాధితుడు సిటీ కన్స్యూమర్ డిస్పుట్స్ కమిషన్ ను ఆశ్రయించాడు. దింతో ఈ కేసు విచారణకు స్వీకరించిన కమిషన్ చిటీ కంపనీ నిర్వాహకులను విచారించింది. చిటీ డబ్బులు ఎత్తిన తర్వాత కాస్త చెక్ లు బౌన్స్ అయినట్లు తేల్చింది. ఇలా అన్ని ఆధారాలను పరిశీలించిన తర్వాత కమిషన్ వాయిది సంస్థ నిర్లక్ష్యాన్ని గుర్తించింది. దీంతో బాధితుడు నారాయణ్ రెడ్డికి ఏడాదిగా బకాయి ఉన్న 2.75 లక్షలను వారంలోగా ఇంటర్వెస్ట్ తో సహా చెల్లించాలని కమిషన్ ఆదేశించింది. బాధితుడికి డబ్బులు సకాలంలో చెల్లించకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది కన్స్యూమర్ డిస్పుట్స్ కమిషన్. కాగా, ఈ వాయిది లాంటి మోసపూరిత చిట్ కంపెనీలు సిటీలో అనేకం ఉన్నాయి. మొదట కస్టమర్లకు నమ్మకంగా ఉంటున్నా.. డబ్బులు ఇచ్చే సమయంలో మొండికేసి కస్టమర్లకు చుక్కలు చూపెడుతున్నాయి. ఇలాంటి సంస్థల లావాదేవీలపై నిఘా పెట్టడంతో పాటు కస్టమర్లకు ఇబ్బందులు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డైట్‌లో స్టూడెంట్ చాప్టర్ , ఏ.పీ.ఎస్ .ఎస్.డి.సి ఆధ్వర్యంలో వర్క్ షాప్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రివిట్ ఆర్కిటెక్చర్ వర్క్షాప్ స్టూడెంట్ చాప్టర్ , ఏ.పీ.ఎస్ .ఎస్.డి.సి ఆధ్వర్యంలో డైట్ కళాశాలలో జూలై 28 న ఘనంగా ముగిసింది.

ఈ వర్క్ షాప్ ద్వారా సివిల్ ఇంజనీరింగ్ రంగంలో అత్యున్నత కోర్స్ అయినటువంటి రివిట్ ఆర్కిటెక్చర్ ను విద్యార్థులకు అందించారు . ఈ వారం రోజులపాటు విద్యార్థులు రివిట్ ఆర్కిటెక్చర్ యొక్క మెళకువలు నేర్చుకుని ప్రతి ఒక్కరు తమ సొంత సృజనాత్మకత తో లైవ్ ప్రాజెక్ట్స్ చేసి అందరిని మెప్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక నైపుణ్యతను విద్యార్థి దశ లోనే పెంపొందించుకోవాలని, ఇందుకు అనుగుణంగా భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని వర్క్ షాప్ లను నిర్వహిస్తామని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎన్ రాము మాట్లాడుతూ ప్రస్తుతం సివిల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీలో ఉన్న అవకాశాల గురించి వివరిస్తూ

ఈ వర్క్షాప్ ద్వారా లైసెన్స్ సివిల్ ఇంజనీర్ గా తమ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవచ్చు అని అందుకోసం ప్రతి సివిల్ ఇంజనీర్ ఆచరణాత్మక విద్యను అభ్యసించాలని, తక్కువ రోజుల్లోనే ఎక్కువ నేర్చుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. డీన్ అకెడమిక్స్ డాక్టర్ కే.పార్వతి మాట్లాడుతూ డైట్ లో ప్రపంచస్థాయి విద్యా విధానాలను అవలంబిస్తున్నామని దీని ద్వారా విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ప్రస్తుతం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రివిట్ ఆర్కిటెక్చర్ పైన ఎన్నో అవకాశాలు ఉన్నాయని, దీని ద్వారా ఇంజనీర్లు గా దేశ విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు అని డైట్ ఐ ఈ ఐ కన్వీనర్ వై హేమంత్ కుమార్ తెలిపారు. ఏపీ ఎస్ ఎస్ డి సి ట్రైనర్ దాలి నాయుడు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ని డైట్ సివిల్ విద్యార్థులు అందరూ చాలా చక్కగా వినియోగించుకున్నారు అని తెలిపారు. వర్క్ షాప్ ముగింపు సమావేశం లో ఏపీ ఎస్ ఎస్ డి సి ట్రైనర్ దాలి నాయుడు ను శాలువా వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ అకాడెమిక్స్ ఏ. కృష్ణ నాగ్ గారు, సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

గొర్లివానిపాలెంలో సీసీ రోడ్లు సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే అదిప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొర్లివాన్పిపాలెం పంచాయతీ లో సుమారు 50 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం, సిసి రోడ్లు సు శనివారం ముఖ్య అతిధిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదిప్ రాజ్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొర్లివాన్పిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు గారు స్వాగతం పలికారు. అనంతరం 35 లక్ష రూపాయలు నిధులు తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ను ప్రారంభించారు, అనంతరం కొత్త గొర్లివాన్పిపాలెం లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు లో భాగంగా 8 లక్షల రూపాయిలు తో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు, అనంతరం దిబ్బల గొర్లివాన్పిపాలెం లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు లో భాగంగా 5 లక్షల రూపాయలు నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజ్ గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిననే తన అజెండాలో పొందుపరిచి కేవలం రెండు పేజీల మ్యానిఫెస్టో ను తీసుకు వచ్చారన్నారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా ఒక బైబిల్ గా ఒక ఖురాన్ గా భావించి అందులో పొందుపరిచిన 95 శాతం హామీలను అధికారులకి చెప్పిన సంవత్సరకాలంలోనే అమలుపరిచారన్నారు. చిట్టచివరి లబ్ధిదారునికి లబ్ధి చేకూరే విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ను తీసుకు వచ్చి, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటివద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందచేస్తున్నారు అని అన్నారు. గాంధీజి కలల కన్న గ్రామ స్వరాజ్య పాలన దిశగా జగన్మోహన్ రెడ్డి గారు పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తూ ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో తీసుకునే విప్లవాత్మకమైన నిర్ణయాలకు దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతుందని అన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అధికారులు, రాజకీయ నాయకులకు ప్రమేయం లేకుండా నేరుగా వారి వారి ఖాతాల్లోనే జమ చేస్తుండడం ఎన్నడూ చూడలేదని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఉపయోగించుకుని గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలని కోరారు. ఈ గ్రామ సచివాలయం ద్వారా ప్రభుత్వ పాలన సులభతరం కావడమే కాకుండా అభివృద్ధి వేగవంతం అవుతుంది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ గ్రామ సచివాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి అని, దీనికోసం గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఆసి సభ్యులు పైల శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, వై.సి.పి ముఖ్య నాయకులు, గ్రామ వాలంటీర్ లు, సచివాలయం సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో చర్చించిన ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజని అధికారులకు ఆదేశించారు . శనివారం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షా సమావేశం మంత్రి విడదల రజని అధ్యక్షతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తో కలిసి నిర్వహించారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ , జివిఎంసి కమిషనర్ సీఏం సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, జిల్లా అధికారులు , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని నియోజకవర్గంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో భాగంగా రెవెన్యూ, జివిఎంసి , నాడు -నేడు , గడప గడపకు మన ప్రభుత్వం తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున తూర్పు నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సమస్యలను స్థానిక ఎంఎల్ఎ, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టిగా చర్చించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి



ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో తూర్పు నియోజకవర్గ సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గం లో జిహెచ్ నెం.388 ద్వారా 3267 అభ్యంతరం లేని ఆక్రమణలకు కన్వేయన్స్ డీడ్ పొందుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 1590 మందికి కన్వేయన్సు డీడ్ పూర్తి చేశామన్నారు. జివిఎంసి 9వ వార్డులో సచివాలయం భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మూడు సెంట్ల స్థలంలో జివిఎంసి త్వరలోనే నిర్మాణం ప్రారంభించనుందని తెలిపారు.

జోడుగుళ్లపాలెం లో ఫిషర్ మెన్ షెడ్డు నిర్మాణం కొరకు ఒక ఎకరం స్థలంలో నిర్మించుటకు సర్వే జరిగిందని , సెప్టెంబర్ ఆఖరు నాటికి స్థలం అందించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు . సర్వే నెం.4 , మద్దిలపాలెంలో గల కెఆర్ఎం కాలనీ పై చర్చించడం జరిగిందని దీనికి సంబంధించిన అంశం ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉందని త్వరలో ఈ సమస్యపై పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా విశాఖ దిబ్బ కాలనీ నివాసితుల అంశంపై కూడా చర్చించామని, ఇది కోర్టులో పెండింగ్ లో ఉన్నందున దీనిపై కూడా పూర్తిగా చర్చించి ఒక మార్గం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముడసర్లోవ గ్రామంలో రామకృష్ణ పురం కు చెందిన నివాసితులకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ముడసర్లోవ గ్రామంలో 15 ఎ పైనాన్స్ కమిషన్ , సిఎస్ఆర్ ఫండ్స్ తో గార్డెన్ రచనా స్టేషన్ పనులు జరుగుతున్నాయని, ఇక్కడ ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయుట జరుగుచున్నదని అన్నారు. ఇక్కడకు చేరే చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నామని పేర్కొన్నారు.

అప్పుఘర్ వద్ద మురుగు నీటి శుద్ధి పనుల ప్రాజెక్ట్ పూర్తయినట్లు తెలిపారు. త్వరలోనే ప్రతి ఇంటికి కనెక్ట్ చేసి 25 %మీణ% స్టేషన్ కి పంపింగ్ చేయనున్నామని వివరించారు.

టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో చంద గ్రామాల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున త్వరలోనే ఇక్కడ ప్రజల భూములకు సంబంధించి పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. 23వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఆర్డీసీ అధికారులతో మాట్లాడి భూమార్పిడి ద్వారా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. నియోజకవర్గంలో రోడ్లు , పారిశుద్ధ్యం , లైటింగ్, యు జి డి పనులు పై జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించి , పనులు పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. ప్రజాప్రతినిధులు లేవలెత్తిన సమస్యలకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న ముఖ్యమైన పనులను శీఘ్ర గతిన ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ నాడు-నేడు పనుల ద్వారా తూర్పు నియోజకవర్గం లో ఆరు పట్టణ ఆరోగ్య కేంద్రాలు గాను ఐదు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. మూడు కేంద్రాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నాడు-నేడు ద్వారా ఫేస్-%×% క్రింద పాఠశాల భవనాలు 7 పూర్తి చేసినట్లు తెలిపారు. ఫేస్-2 లో భాగంగా 15 పాఠశాలలో సుమారు 7 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులలో భాగంగా 16 వార్డులలో 71 పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

జీవీఎంసీ కమిషనర్ సీఏం సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో వీధి దీపాల కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సి సి ఎం ఎస్ ద్వారా మానిటర్ చేయడమే కాకుండా, ప్రతి వార్డు సచివాలయంలో ఉన్న ఎమినిటీస్ సెక్రటరీ ప్రతిరోజు సాయంత్రం గం.6:30 నుండి గం.7:30 వరకు మానిటర్ చేయడం జరుగుతుందని అన్నారు. జీవీఎంసీ పరిధిలో అనకాపల్లి నుంచి ఆగరపవలస వరకు 12 హై ఓర్పు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ద్వారాచేపట్టుటకు డిపిఆర్ పనులు జరుగుతున్నాయని అన్నారు.

ఏ ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం లో యు జి డి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్తు సంబంధించి ఇనుప స్తంభాలను అస్సెంటిని మార్చి కాంక్రీట్ స్తంభాలు వేయాలని కోరారు.

జీవీఎంసీ విభాగానికి సంబంధించి పలు సమస్యల చర్యల కొరకు వార్డ్ కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

మీ శరీర బరువు తగ్గాలంటే... గ్రీన్ టీలో ఇది మిక్స్ చేసి తాగితే చాలు!

నేడు చాలా మంది ప్రజలు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఊబకాయంతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులే ఇందుకు ప్రధాన కారణం.

ఊబకాయం వివిధ ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. ఇది మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బుల వంటి ప్రాణాంతక సమస్యలకు త్వరగా దారి తీస్తుంది. అందుకోసం స్థూలకాయులు బరువు తగ్గేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు.

అయితే బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. గ్రీన్ టీ చాలా సంవత్సరాలుగా బరువు తగ్గడానికి ప్రసిద్ధి చెందింది. కాబట్టి, ఈ కథనంలో, గ్రీన్ టీతో పాటు ఏ ఉత్పత్తిని త్రాగాలి అనేది మీకు ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలుసుకోండి.

చురుకుగా ఉండండి నిశ్చల జీవనశైలి మీ బరువు పెరగడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాబట్టి, ఆ జీవనశైలిని విడిచిపెట్టి, ఎల్లప్పుడూ శారీరకంగా చురుకుగా ఉండటానికి ప్రయత్నించండి. ఎందుకంటే అవి మిమ్మల్ని తాజాగా ఉంచుతాయి మరియు మీ పొట్ట చుట్టూ ఉన్న అదనపు బరువును తగ్గించడంలో సహాయపడతాయి.

బరువు తగ్గడంలో మీరు ఏమి తింటారు మరియు ఏమి త్రాగుతారు అనేవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని మీకు తెలుసా? అవును, గ్రీన్ టీ బరువు తగ్గడానికి ప్రసిద్ధి చెందింది మరియు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరూ దీనిని తీసుకుంటారు. గ్రీన్ టీని తేనెతో కలిపి తాగడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు.

గ్రీన్ టీలో రహస్య పదార్థాలు గ్రీన్ టీ బరువు తగ్గడానికి ఒక ప్రసిద్ధ పానీయంగా పరిగణించబడుతుంది. బరువు తగ్గడానికి ఇతర టీల కంటే గ్రీన్ టీ ఎందుకు ఎక్కువ ప్రజాదరణ పొందిందని ఆశ్చర్యపోతున్నారా? సమాధానం దానిలోని కాటెచిన్స్‌లో ఉంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్.

గ్రీన్ టీలో ఎపిగాల్లోకాటెచిన్ గాలెట్ అని పిలువబడే మెటబాలిజం-బూస్టింగ్ కాటెచిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది. మరొక ముఖ్యమైన పదార్థం, కెఫిన్, అందరికీ ఇష్టమైనది. ఇది మీ సాధారణ కప్పు కాఫీ కంటే తక్కువ మొత్తంలో కనుగొనబడుతుంది. కానీ, ఇది శరీర కొవ్వును కాల్చడానికి మరియు వ్యాయామ పనితీరును మెరుగుపరచడానికి బాగా పనిచేస్తుంది.

తేనె ఉత్తమమైనది మీరు మీ పానీయానికి సహజమైన తీపి ఏజెంట్ అయిన తేనెను జోడించవచ్చు. తేనెతో కూడిన గ్రీన్ టీ మీ రోజును ప్రారంభించడానికి గొప్ప మార్గం. శుద్ధి చేసిన చక్కెరకు తేనె గొప్ప ప్రత్యామ్నాయం. ఒక చెంచా కొలెస్ట్రాల్ లేని తేనె చాలా కాలం పాటు తీపి దంతాలను సంతృప్తిపరుస్తుంది. ఊబకాయంతో పోరాడడంలో తేనె పాత్రను నిరూపించే అనేక అధ్యయనాలు ఉన్నాయి.

గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం మరియు ఒక చెంచా తేనె కలిపి తాగడం వల్ల యాంటీ సెల్యులైట్ చికిత్సలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది అడిపోసైట్స్‌పై పనిచేయడం ద్వారా శరీర బరువును తగ్గిస్తుంది. శక్తి తక్కువగా ఉన్నవారు తమ పానీయాలలో తేనెను జోడించవచ్చు. ఎందుకంటే తేనె ఓర్పును మెరుగుపరుస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది.

గ్రీన్ టీ చేదు రుచిని ఎలా నివారించాలి? సాధారణంగా భారతీయులకు రుచికరమైన ఆహారపు అలవాటు ఉంటుంది. ఆహారం లేదా పానీయం వారి రుచిని సచ్చకపోతే, దానిని తీసుకోవడం ప్రశ్నార్థకం. చేదు స్వభావం కారణంగా, చాలా మంది గ్రీన్ టీని ప్రయత్నించడానికి వెనుకాడతారు. కొంతమంది దీన్ని తయారు చేయడం ద్వారా చాలా చేదు రుచిని పొందుతారు.

గ్రీన్ టీ తయారుచేసేటప్పుడు, మీరు సరిగ్గా చేయాలి. టీ ఆకులను 80 డిగ్రీల సెల్సియస్‌కు మించని నీటిలో 3 నుండి 5 నిమిషాలు ఉడకబెట్టండి మరియు సరైన మిశ్రమాన్ని పొందడానికి ఒక చెంచా తేనె జోడించండి.

బరువు తగ్గడంలో వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గ్రీన్ టీ మీ శరీరం కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది మరియు శక్తిని పెంచుతుంది. తేనె యొక్క అదనపు ప్రయోజనాలతో కూడిన గ్రీన్ టీ తీసుకోవడం మీ బరువు నిర్వహణ ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి ఒక గొప్ప మార్గం.

జీవక్రియను పెంచడం మరియు అనేక ఇతర ప్రయోజనాలను అందించడం ద్వారా, గ్రీన్ టీ మరియు తేనె కలయిక బరువు తగ్గించే ప్రయాణానికి గొప్ప పానీయం. బరువు తగ్గడమే కాకుండా, గ్రీన్ టీ మరియు తేనె రిలాక్సేషన్ నుండి రోగనిరోధక శక్తిని మరియు చర్మ కాంతిని పెంచడానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

యూరిక్ యాసిడ్ అంటే ఏంటసలు, పెరగడానికి కారణాలేంటి

అధునిక జీవన విధానంలో వివిధ రకాల ఆహారపు అలవాట్లు, జీవన శైలి కారణంగా వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, డయాబెటిస్, యూరిక్ యాసిడ్ వంటివి ఇందులో కొన్ని. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవెల్స్ పెరగడం ఇందులో ఒక వ్యాధి. ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలి..ఆ వివరాలు మీ కోసం..

శరీరంలో యూరిక్ యాసిడ్ అనేది ఎక్కువగా ఉండటం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమౌతాయి. ముఖ్యంగా వేళ్లు, మడమలు, ఎముకలు, జాయింట్స్‌లో తీవ్రమైన నొప్పి ఉంటుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అసాధారణంగా పెరిగితే ఆ స్థితిని హైపర్ యురిసీమియా అంటారు. అసలు శరీరంలో యూరిక్ యాసిడ్ ఎందుకు పెరుగుతుంది, కారణాలేంటనేది తెలుసుకోవడం చాలా అవసరం. సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా యూరిక్ యాసిడ్ దుష్పరిణామాల్ని నివారించవచ్చు. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి ఒక కారణమంటూ ఉండదు. చాలా కారణాలుంటాయి.

మద్యం సేవించడం శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి ప్రధాన కారణం. మత్తు పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి ఎప్పుడూ మంచిది కాదు. ఎందుకంటే వీటివల్ల వ్యక్తికి డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. పరిస్థితి విషమిస్తే యూరిక్ యాసిడ్ ఫిల్టరేషన్ ప్రక్రియలో ఆటంకం ఏర్పడుతుంది.

మెటబోలిక్ సిండ్రోమ్ మరో కారణంగా చెప్పవచ్చు. ఈ సమస్య సాధారణంగా అధిక బరువుతో ముడిపడి ఉంటుంది. ఈ పరిస్థితి ఉన్నప్పుడు అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ అన్ని సమస్యలుంటాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ కూడా పెరుగుతుంది. కిడ్నీల పనితీరు సరిగ్గా లేకపోయినా యూరిక్ యాసిడ్ సమస్య రావచ్చు. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. కిడ్నీ రోగాలు, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు కారణం కావచ్చు.

ఆహార పదార్థాలు అతి ముఖ్యమైన భూమిక వహిస్తాయి. తినే ఆహారంలో మాంసం ఎక్కువైతే యూరిక్ యాసిడ్ పెరిగే అవకాశాలున్నాయి. ఆర్గాన్ మాంసం, సముద్ర చేపలు ఎక్కువగా తింటే యూరిక్ యాసిడ్ పెరగవచ్చు. దీంతోపాటు ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉండే కార్న్ సిరప్ లేదా మధ్యం తీసుకున్నా యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. స్థూలకాయం కూడా యూరిక్ యాసిడ్ పెరగడానికి ముఖ్య కారణం. అధిక బరువు అనేది సాధారణంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను పెంచుతుంది. ఫలితంగా కిడ్నీలో యూరిక్ యాసిడ్ సరైన రీతిలో ఫిల్టర్ కాదు. కొన్ని రకాల మందులు కూడా యూరిక్ యాసిడ్‌ను పెంచుతాయి. అందుకే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇష్టారాజ్యంగా మందులు వాడకూడదు. వైద్యుని సలహా మేరకే తీసుకోవాలి.

మధ్యాహ్నం తిన్న తరువాత నిద్రపోయే అలవాటు ఉందా?

భోజనం చేసిన తరువాత చాలా మంది కాసేపు నిద్రపోయే అలవాటు ఉంటుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రకరకాల ఇంటి పనులు చేసి అలిసిపోతారు. ఈ కారణంగా కూడా చాలా మంది భోజనం చేసిన తరువాత నిద్రపోతారు. ఆయుర్వేదం ప్రకారం.. తిన్న వెంటనే నిద్రపోవడం సరికాదు. ఇది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది.

తిన్న వెంటనే నిద్ర పోవడం వలన శరీరంలో కొవ్వు, నీటి శాతం పెరుగుతుంది. ఇలా చేయడం వలన జీర్ణ వ్యవస్థ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. జీవ క్రియ బలహీనపడుతుంది. మధుమేహం, ఊబకాయం, బరువు పెరగడం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు పెరుగుతాయి. అయుర్వేదం ప్రకారం.. వృద్ధులు, పిల్లలు, శారీరక శ్రమ చేసే వ్యక్తులు దాదాపు 48 నిమిషాలు నిద్రపోవచ్చు. భోజనం చేయని వారు కూడా నిద్రపోవచ్చు అని చెబుతోంది.

అయితే, భోజనం చేసిన వెంటనే పరుకోకుండా 15-20 నిమిషాలు వజ్రాసనంలో కూర్చోవాలని ఆయుర్వేదం చెబుతోంది. ఇలా చేయడం వలన ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. తద్వారా జీవక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. ఎసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. భోజనం చేసిన తర్వాత 100 అడుగులు నడవే విధంగా టార్గెట్ పెట్టుకోవాలి. అయితే, ఆహారం తిన్న తర్వాత భారీ వ్యాయామం చేయొద్దు.

ఎక్కువగా భోజనం చేయడం, ఆ వెంటనే నిద్రపోవడం ఆరోగ్యానికి చేటు చేస్తుంది. పొరపాటును కూడా ఇలా చేయొద్దు. ఈ తప్పును పదే పదే పునరావృతం చేస్తే అనేక శారీరక సమస్యలు వస్తాయి. తీవ్రమైన వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఉదయాన్నే పరగడుపున ఈ ఆహారాలు తింటే ఆరోగ్యం పదిలం

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు నిత్యం పోషకాలతో కూడిన హెల్తీ ఫుడ్ తీసుకోవాలి. ఇమ్యూనిటీ పటిష్టంగా ఉంటే దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండగలం. అందుకే ఎప్పుడూ ఆహారపు అలవాట్లు విషయంలో జాగ్రత్తలు వహించాలి. అయితే చాలామంది ఉదయం లేచినవెంటనే ఏది పడితే అది తింటుంటారు. ఇంకొంతమంది అయితే ఉదయం లేచిన తరువాత చాలా సేపటి వరకూ తినరు.

ఈ క్రమంలో రోజూ లేచిన వెంటనే ఏం తినాలి, ఏం తినకూడదనే విషయాలు తెలుసుకోవాలి. అందుకే ఉదయం లేచిన వెంటనే తినదగిన ఆహారాల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు మీ దరి చేరవు. మరి అవేమిటంటే.

ఎండు ద్రాక్ష: ఎండు ద్రాక్షలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఐరన్, ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు ఉన్నాయి. రోజూ వీటిని తింటే శరీర బలహీనత దూరమవడమే కాక రక్తంలో హిమోగ్లోబిన్ కూడా పెరుగుతుంది. పరగడుపున కిస్మిస్ తినడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రి 6 కిస్మిస్ నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తినాలి.

బాదం: బాదంలో అధికమొత్తంలో ప్రోటీన్లు, ఫైబర్ వంటి పోషకాలుంటాయి. ఉదయం పరగడుపున వీటిని తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది బరువు తగ్గించేందుకు కూడా సహాయపడుతుంది. నానబెట్టిన బాదం పప్పులను రోజూ తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఎండు ఖర్జూరం: ఎండు ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వీటిని రాత్రి నీళ్లలో నానబెట్టి ఉదయం లేచినవెంటనే తినడం వల్ల శరీరానికి కావల్సినంత ఐరన్ లభిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. బరువు తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.

జీడిపప్పు: జీడిపప్పు తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఇందులో కాపర్, ఫాస్పరస్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియంతో పాటు అనేక రకాల విటమిన్లు, ప్రోటీన్స్, యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ మితంగా జీడిపప్పు తీసుకుంటే పోషక లోపం వల్ల వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చు. జీడిపప్పు గుండె జబ్బులను నివారిస్తుంది. రోగ నిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. జీడిపప్పులో ఉండే లుటిన్ కంటిచూపును మెరుగుపరుస్తుంది.

పరగడుపునే నిమ్మరసం నీళ్లు తాగుతున్నారా?

చాలామంది ఉదయం లేవగానే పరగడుపునే నిమ్మరసం నీళ్లు తాగుతుంటారు. దీనివల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడంతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, కాల్షియం, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలుంటాయి.

ఉదయం పూట నిమ్మరసం నీళ్లు తాగితే శరీరంలోని వ్యర్థాలను, టాక్సిన్స్ ను తొలగిస్తాయి.

గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని ప్రేరేపించి మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.

నిమ్మకాయలతోపాటు ఇతర సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.

ఇన్ఫెక్షన్ల నుంచి విటమిన్ సి శరీరాన్ని రక్షిస్తుంది.

శరీరంలో హార్మోన్ల ఉత్పత్తిని, ఐరన్ శోషణ, కొల్లాజెన్ సంశ్లేషణ లో ఉపయోగపడుతుంది.

ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉండటానికి రోజంతా హైడ్రేట్‌గా ఉండాలంటే ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి.

నిమ్మకాయలో ఉండే పెక్టిన్ ఫైబర్ తినాలి అనే కోరికలను తగ్గిస్తుంది.. దీనివల్ల సులువుగా బరువు తగ్గుతారు.

నిమ్మరసం నీరు ఆకలిని అణచివేస్తుంది. డిటాక్స్ వాటర్ జీవక్రియను మెరుగుపరుస్తుంది.

నిమ్మరసం నీళ్లు మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తుంది. కిడ్నీలో ఖనిజాలు చేరడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. కాల్షియం ఆక్సలేట్ తో ఏర్పడే వీటికి లిసిట్రేట్‌కు దివ్యమైన ఔషధంలా పనిచేస్తుంది.

శరీరం pH స్థాయిలను సమతుల్యం చేయడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తోడ్పడుతుంది.

నిమ్మరసంలో ఉండే సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శ్వాసను తాజాగా చేయడానికి, బ్యాక్టీరియా వల్ల వచ్చే నోటి దుర్వాసనను అరికడతాయి.

నిమ్మరసంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ ఏర్పాటును అడ్డుకుంటాయి. దీనివల్ల హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తగ్గుతుంది.

ఎర్ర తోటకూర తింటే ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసా?

ఎర్ర తోటకూర. తోటకూరల్లో రకాలున్నాయి. వాటిలో ఎర్ర తోటకూర కూడా ఒకటి. ఇందులో ఎన్నో పోషకాలున్నాయి. ఈ ఎర్ర తోటకూరలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఏమిటో తెలుసుకుందాము.

ఎర్ర తోటకూర ఫైబర్ మూలం. వీటి ఆకులు నుంచి కాండం వరకూ అన్నీ పోషకాలతో వుంటాయి.

ఎర్ర తోటకూర తింటుంటే పేగు ఆరోగ్యంతో పాటు కొలెస్ట్రాల్ అదుపులో వుంటుంది.

ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఎర్ర తోటకూర తింటే ఎంతో మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యానికి, అధిక రక్తపోటు అదుపునకు ఎర్ర తోటకూర తింటే మంచిది. ప్రమాదకర గొంతు క్యాన్సర్ వ్యాధి రాకుండా నిలువరించడంలో ఎర్ర తోటకూర దోహదపడుతుంది.

ఎముక పుష్టికి ఎర్ర తోటకూర ఎంతో మంచిది. సీజనల్‌గా వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు ఇది సాయపడుతుంది.

బోలెడంత కొవ్వును తెచ్చే మైసూర్ బోండా

ఒక్క మైసూర్ బోండా. ఒక్కటి తింటే చాలు 227 కేలరీలు లభిస్తాయి. కార్బోహైడ్రేట్లు 93 కేలరీలు, ప్రోటీన్లు 17 కేలరీలుంటే ఏకంగా 110 కేలరీలు కొవ్వు నుండి వస్తాయి. మైసూర్ బోండా తింటే కలిగే సమస్యలు ఏమిటో తెలుసుకుందాము. మైసూర్ బోండా అనేది మైదా పిండితో చేసిన వంటకం. మైదా పిండితో చేసిన ఏ పదార్థమైనా అది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచేస్తుంది.

మధుమేహం, గుండె సమస్యలున్న వారు అస్సలు ఈ బోండా జోలికి వెళ్లకూడదు. మైసూర్ బోండా డీప్ ఫ్రై చేయడం వల్ల నూనె శోషణ పెరిగి కొవ్వు స్థాయిలు పెరుగుతాయి. మైదాపిండిలో చెడు కొవ్వు శాతం ఎక్కువగా వుంటుంది. ఫలితంగా ఎన్నో అనారోగ్య సమస్యలను తెస్తుంది.

బోండాలను తింటే బరువు పెరిగి, ఇన్సులిన్ నిరోధకత కలిసి అధిక రక్తపోటు సమస్య వచ్చేలా చేస్తాయి. మైసూర్ బోండాలను తిన్నప్పుడు కడుపులో ఏదో బండపెట్టిన ఫీలింగ్ చాలామందికి కలుగుతుంది.

ప్రభుత్వం వ్యవస్థలపై విశ్వాసం పెంచిన జగనన్న సురక్ష

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఒకప్పుడు ప్రభుత్వ వ్యవస్థల పై వ్యతిరేక భావన ఉండేది అని, దానిని తొలగించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కి దక్కింది అని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు.

ఈ మేరకు ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఏమన్నారంటే.. మన రాష్ట్రంలో జగనన్న సురక్ష అనే పథకం గత నెల 23న ప్రారంభం అయ్యింది. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 732 సెక్రటేరియట్ లలో 84 శాతం ఇళ్లను, ఈ వ్యవస్థలో పనిచేస్తున్న వలంటీర్లు తలుపు తట్టి వారి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇది ఒక వినూత్నం అయిన ప్రభుత్వ కార్యక్రమంగా రూపొందింది. ఒక జిల్లాలో ఆరు లక్షల దాటిన ఇళ్లను సేవకులు (వలంటీర్లు) వెళ్లి టచ్ చేసి వారి కష్ట సుఖాలను, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అన్నది తెలుసుకుని, అందకుంటే అందేవిధంగా చేయడం ఇంత తక్కువ సమయంలో అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందించడం గొప్ప విజయం. వివిధ సేవల ద్వారా సుమారు 3,33,794 సర్టిఫికెట్లు అందించాం. ఏడు వందలకు పైగా సెక్రటేరియట్ల పరిధిలో పంపిణీ చేశాం.

ఒకవేడు పనులు కావాలంటే మండల కార్యాలయాలకు పోవాలి. నిస్సహాయులలో ఎవరైనా తనకు చదువు రాదు కనుక ఒక వ్యక్తి సహాయం తీసుకోవాలి. కానీ ఇప్పుడు ఆ విధంగా లేదు. రాష్ట్రంలో ఉన్న నిరుపేదలు,నిస్సహాయులు,ఆర్థిక బలం,కండ బలం లేనటువంటి వారు ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలు అందుకోకపోవడంతో,ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడం తో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశాం.

నాలుగేళ్ల క్రితం - గత ప్రభుత్వంలో

నాలుగేళ్ల క్రితం రాష్ట్రంలో పరిస్థితులను చూడండి. ఏ గ్రామాన్ని తీసుకున్నా, ఏ వార్డును తీసుకున్నా, ఏ పట్టణాన్ని తీసుకున్నా.. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేది. ఒకవైపు లంచాలు ఇచ్చుకుంటూ, వివక్షకు గురవుతూ ప్రజలు ఇబ్బంది పడేవారు. ఏ పనికోసం వెళ్లినా మీరు ఏ పార్టీకి చెందిన వారు అనే ప్రశ్న ఎదురయ్యే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా పోయింది. అర్హత కలిగి ఉంటే చాలా నేరుగా గుమ్మం వద్దనే పథకాలు అందుకుంటున్నారు.

పేదలకు ప్రభుత్వ సేవలే లక్ష్యంగా జగనన్న సురక్ష. ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా... ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, మనందరి ప్రభుత్వాన్ని అభిమానించే ఉత్సాహవంతులు అందరూ నేరుగా ఆ పేద లబ్ధిదారుల దగ్గరకు జగనన్న సురక్షా కార్యక్రమంలో వెళ్ళారు. వారు తెరిచి అడగలేని, అర్థత ఉండి పొరపాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులును కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష పథకం. ఇది పారులలో విశ్వాసం నింపింది. ఇతర ప్రభుత్వాలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలి. ఇది ఒక యజ్ఞంలా జరిగింది రాష్ట్రంలో.. దేశానికే ఆదర్శంగా నిలిచింది జగనన్న సురక్ష కార్యక్రమం. నేను స్వయంగా శిబిరాలను చూశాను. స్వయంగా పర్యవేక్షించాను. అక్కడ ధ్రువపత్రాలు అందుకుంటున్న వారి ముఖాల్లో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జగనన్న సురక్ష - శ్రీరామ రక్ష

11 రకాల సేవలను అందించడం ద్వారా ఇంకా ఎవ్వరైనా పథకాలు అందుకోలేకపోతే వీరు అందుకున్న ధ్రువపత్రాల ద్వారా ఇవి వారికి ఉపయోగపడతాయి. జగనన్న సురక్ష ఓ విధంగా శ్రీ రామ రక్ష ఈ సురక్ష బలహీన వర్గాలకు, నిరుపేదలకు, నిస్సహాయులకు ఆత్మ విశ్వాసం అందించింది. అందుకే ఇది శ్రీరామ రక్ష అయింది. పూర్తిగా ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సేవలు అందించాం.

నేను ప్రాతినిధ్యంవహిస్తున్న శ్రీకాకుళం నియోజకవర్గంలో 45 వేల మందికి ఈ సేవల ద్వారా సర్టిఫికెట్లు అందించాం. జిల్లాలో మూడు లక్షల మూప్పై మూడు వేల ధ్రువ పత్రాలు అందజేస్తే ఒక్క శ్రీకాకుళం 45,007 ధ్రువ పత్రాలు అందజేశారు. ఇవన్నీ సిస్టమేటిక్ గా చేశారు. ఇది మా కార్యక్రమం అన్న విధంగా చేశారు. ప్రతి మండలంలో అధికారులు రెండు టీంలుగా విడిపోయి పనిచేశారు. కలెక్టర్ మానిటరింగ్ లో అంతా బాగా పనిచేశారు. అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు బాగా పనిచేశారు. ఇలాంటి వ్యవస్థలపై స్థడీ చేయకుండా కొందరు వ్యాఖ్యలు చేయడం దురదృష్టం. ఇప్పుడు వచ్చిన ఫలితాలు చూసైనా,ఈ వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని కోరుకున్నాను. వలంటీర్ల వ్యవస్థపై కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరం. ఇప్పుడయినా వారి ప్రవర్తనను దిద్దుకోవాలని కోరుకుంటున్నాను..

అని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.

వివేకా కేసులో కొత్త మలుపు

వాంగ్మూలం తప్పుగా రికార్డు, హైకోర్టులో పిటీషన్..!

వైఎస్ వివేకా కేసులో కొత్త ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. సీబీఐ ఛార్జ్ షీట్ లో తన వాంగ్మూలాన్ని తప్పుగా రికార్డు చేసిందని ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లం తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. సీబీఐ స్టేట్ మెంట్ పైన అభ్యంతరం వ్యక్తం చేసారు. అసత్యాలను ఏర్పికూర్చి పెట్టిందని పేర్కొన్నారు. సీబీఐ చార్జ్ షీట్ లో తన స్టేట్ మెంట్ కొట్టివేయాలని కోరారు. దీని పైన సోమవారం న్యాయస్థానం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

అజయ్ కల్లాం సీబీఐకి స్టేట్ మెంట్ : వివేకా హత్య కేసులో అజయ్ కల్లాం సీబీఐకి స్టేట్ మెంట్ ఇచ్చారు. అందులో..ఏప్రిల్ 29న తానే వాంగ్మూలం ఇస్తుండగా, అధికారి మరొకరిని లోపలికి పిలిచారు. ఆయన ల్యాప్ టాప్ తో వచ్చి ఏదో రికార్డు చేసుకున్నారు. ఆయన ఏం రికార్డు చేసిందీ తనకు చూపించలేదని కల్లం పేర్కొన్నారు. కనీసం చదవి వినిపించలేదన్నారు.

తన వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డు కూడా చేయలేదని చెప్పుకొచ్చారు. సీబీఐ తన స్టేట్ మెంట్ ను తప్పుడు రికార్డు చేసినట్లు మే 17న ఓ పత్రికలో ప్రచురితమైన వార్త ద్వారా తెలుసుకోన్నట్లు పేర్కొన్నారు. తన వాంగ్మూలం పై సంతకం చేసిన అధికారి, తనను విచారించిన అధికారిక ఒకరు కాదని అజయ్ కల్లాం స్పష్టం చేసారు.

ఛార్జ్ షీటులో మరోలా : తాను చెప్పింది ఒకటయితే, సీబీఐ దాన్ని మార్చి ఛార్జ్ షీటులో మరోలా పేర్కొందని పిటిషనర్ తెలిపారు. మార్చి 15,2019న జగన్ నివాసంలో ఉదయం 5 గంటల సమయంలో మేనిఫెస్టాపై సమావేశం ప్రారంభమైందని .. సుమారు గంటన్నార తరువాత అదెందర్ వచ్చి రోరు కొట్టారన్నారు. ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి ఐయటకు వెళ్లి, తిరిగి వచ్చి జగన కు ఏదో విషయం చెప్పారని గుర్తు చేసారు.

వెంటనే జగన్ షాక్ కు గురయ్యారని పేర్కొన్నారు. చిన్నాన్న చనిపోయారని తమతో అన్నారని, ఇంతకు మించి తానేమీ సీబీఐకి చెప్పలేదని అజయ్ కల్లం స్పష్టం చేసారు. అయితే, సీబీఐ పేర్కొన్న స్టేట్ మెంట్ లో తనకు ఆపాదించి, తాను చెప్పినట్లుగా అబద్ధాలను చేర్చారని అజయ్ కల్లం కోర్టులో దాఖలు చేసిన పిటీషన్ లో పేర్కొన్నారు.

హైకోర్టులో పిటీషన్ : ఛార్జ్ షీట్ లో సీబీఐ పేర్కొన్నది పూర్తిగా అసంబద్ధమైనదిగా అజయ్ కల్లం వివరించారు. దర్యాప్తును తప్పుదారి పట్టించి, ఇతరులను కేసులో ఇరికించే ధరణితోనే సీబీఐ తప్పుడు వాంగ్మూలాన్ని సమర్పించటం సరికాదని పేర్కొన్నారు. ఇతర వ్యక్తులను చిక్కుల్లో పడేసేందుకే సీబీఐ ఉప్పుడు సమాచారం చేర్చిందన్నారు.

ఈ అంశాలను పరిశీలించి హైదరాబాద్ సీబీఐ కోర్టులో సమర్పించిన ఛార్జిషీట్ నుంచి తప్పుడు వాంగ్మూలాన్ని తొలగించాలన..ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని అజయ్ కల్లం కోర్టును కోరారు. ఈ పిటీషన్ లో సీబీఐ డైరెక్టర్, వివేకా కేసు విచారణాధికారి ని ప్రతివాదులుగా చేర్చారు. సోమవారం దీని పైన కోర్టు నిర్ణయం వెలువరించే అవకాశం ఉంది.

ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను జీవీఎంసీ యే నడపాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద ఎంవిపి కాలనీలోని ఎంవిపి రాజా కాలేజ్ గ్రౌండ్ పక్కన ఎకరా పది సెంట్లు విస్తీర్ణంలో రూ.25 కోట్లతో జీవీఎంసీ నిర్మించిన మల్టీ ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను సహనీ అనే ప్రయివేటు సంస్థకు మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) కట్టబెట్టడాన్ని వార్వా, నివాస్ సంఘాలు వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టింది. ప్రజల ఆస్తులను ప్రయివేటు సంస్థలకు దోచిపెట్టే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వార్వా జోన్ 3 కార్యదర్శి కే యం కుమార్ మంగళం డిమాండ్ చేసారు. ఇండోర్ స్పోర్ట్సను ప్రయివేటు సంస్థకు ఇవ్వకుండా, దీని నిర్వహణ బాధ్యతను జివిఎంసి చూడాలని, భారీగా విధించిన ఫీజులు రద్దుచేయాలనీ కోరారు.

ఎరీనాను మే నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. సెంట్రల్ ఏసితో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నాలుగు బ్యాడ్మింటన్ కోర్టులు, 2 స్విమ్మింగ్ పూల్స్, బాస్కెట్‌బాల్ కోర్టులు, వాలీబాల్ కోర్టు, 2 టేబుల్ టెన్నిస్ కోర్టులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, డార్మెంటరీస్, బోర్డు గేమ్ రూమ్స్ తదితర అనేక రకాల క్రీడా సదుపాయాలున్నాయి. ఇన్ని సదుపాయాలు కల్గిన ఎరీనాను ప్రజలు వినియోగించుకోనే అవకాశంలేకుండా, ప్రయివేటు సంస్థకు జివిఎంసి, ప్రభుత్వం అప్పగించింది.

స్విమ్మింగ్‌పూల్ కు నెలకు 5000/-, బాడ్మింటెన్‌కు 5000/-, వాలీబాల్‌కు 6000/- , టేబుల్ టెన్నిస్‌కు రూ.2,500/-, చెస్‌కు రూ.1500/-, యోగాకు 2000/-, ఆదివారం రోజున బ్యాడ్మింటెన్‌కు ప్రతి గంటకు 1000 రూపాయలు, జిమ్‌క్రాస్ ఫిట్ ట్రైనింగ్‌కు 8000/- చొప్పున ప్రయివేటు సంస్థ వసూలు చేస్తాంది. అదనంగా 18 శాతం జిఎస్‌టి చెల్లించాలి. రాబోయే కాలంలో ఈ ధరలు మరింత పెంచనుంది. ఈ ఫీజులు నిర్ణయంలోనూ, ధరల నియంత్రణలోనూ జివిఎంసికి అధికారంలేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసింది. విచ్చలవిడిగా డబ్బులు దోచుకొనే అవకాశం ప్రయివేటు సంస్థకు కల్పించింది. నామమాత్రంగా ఏడాదికి కేవలం కోటి నాలుగు లక్షలు మాత్రమే చెల్లించి, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రీడా శిక్షణ పేర అనేక వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకొనే అవకాశమిచ్చింది. ప్రజల సొమ్ముతో నిర్మించి కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చడం, డబ్బును కొద్దిమందికే పరిమితం చేయడం సరైందికాదు. తక్షణమే ప్రైవేటీకరణ చర్యలు నిలిపకపోతే ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ ధర్నాలో వార్వా జోన్ 3 అధ్యక్షులు జేపీ శర్మ, జిల్లా అధ్యక్షులు ఎన్ ప్రకాష్ రావు, పిఠాపురం కాలనీ నుండి డాక్టర్ కొరట్ల రమాప్రభ, సీతమ్మధార నుండి జివి రమణ, ఎంవిపి సెక్టార్ సిక్స్ నుండి లక్ష్మణరావు, కోదండ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

డోల అప్పన్నకు, తిత్తి ప్రవీణ్ కుమార్‌లకు గౌరవ డాక్టరేట్లు ప్రధానం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం జిల్లా నుంచి జర్నలిస్ట్ వృత్తిలో సుమారు 22 సంవత్సరాల అనుభవంతో జర్నలిస్టు యూనియన్లకు అధ్యక్ష, కార్యదర్శులుగా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు ప్రతినిధులుగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, కరోనా సమయంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిత్యవసర సరుకులు మరియు నిత్యావసరాలు, ఆర్థిక సహాయం వంటి అనేక కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని, అంతేకాకుండా ఉత్తమ జర్నలిస్టులుగా అనేక మార్లు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు సన్మాన, సత్కారాలు పొంది గుర్తింపు తెచ్చు కున్న డోల.అప్పన్న, తిత్తి.ప్రవీణ్ కుమార్ లకు యూఎస్ఏ అనుబంధ సంస్థ, కర్ణాటక కు చెందిన హెచ్ఎస్సి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేసింది. అక్రడిటెడ్ బై దే స్ప్రింగ్ యూనివర్సిటీ (యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా), ఎఫిలిటేటెడ్ బై బెంగళూరు మరియు ఎఫిలిటేటెడ్ బై ఇండో సంస్థల ఆధ్వర్యంలో వరల్డ్ నెంబర్ వన్ డాక్టరేట్ ను ఈ రోజు తేది.29 జులై 2023 హైదరాబాదులో ఎమ్ టవర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రమందు వివిధ రంగాలకు చెంది, సేవలు అందించిన వారికి ఈ డాక్టరేట్లును ప్రధానం చేశారు. అందులో భాగంగా జర్నలిస్ట్ విభాగానికి సంబందించిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన డాక్టర్. డోల.అప్పన్న, డాక్టర్.తిత్తి.ప్రవీణ్ కుమార్ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్లను హెచ్ఎస్సీ యూనివర్సిటీ ప్రధానం చేసింది.

3 రోజులే మిగిలాయి..జెట్ స్పీడ్ తో ట్యాక్స్ రీఫండ్

ఆదాయపన్నుకు సంబంధించి ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సిన వారికి మరో మూడు రోజులే మిగిలాయి. ఈ రోజు (శని) జులై 29 కాగా.. ఆదివారం.. సోమవారంతో గడువు ముగియనుంది. గత ఏడాదికి సంబంధించిన ఆదాయపన్నుకు సంబంధించిన రిటర్న్ దాఖలు చేసేందుకు గడువు దగ్గరపడుతున్న వేళ.. ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేసినా.. అందుకు తగ్గ పెనాల్టిని చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఐటీ రిటర్న్ ను త్వరగా దాఖలు చేయాల్సిన అవసరం ఉంది.

అయితే.. ఇక్కడో గుడ్ న్యూస్. ఐటీ రిటర్న్ దాఖలు చేసే వారిలో పలువురు ముందుగా చెల్లించిన ట్యాక్స్ మొత్తానికి రీఫండ్ కోసం దాఖలు చేస్తారు.

ఇలాంటి వారికి గతానికి భిన్నమైన అనుభవం దక్కుతున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ట్యాక్స్ ఫైలింగ్ లో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా ఐటీఆర్ ఫైలింగ్.. రీఫండ్ ప్రాసెసింగ్ లో వేగం పెరిగింది. ఐటీఆర్ లు దాఖలు చేసిన ఒక్క రోజులోనే ప్రాసెస్ చేయటం గత ఏడాదితో పోలిస్తే పంద శాతం పెరిగినట్లు చెబుతున్నారు.

తాను ఐటీఆర్ ఫైల్ చేసిన 12 గంటల్లోనే ట్యాక్స్ రీఫండ్ పొందినట్లుగా ఒక పన్ను చెల్లింపుదారు ట్వీట్ చేయటం ఆసక్తికరంగా మారింది. నిర్ణయ్ కపూర్ అనే జర్నలిస్టు తన సొంత అనుభవాన్ని ట్వీట్ చేశారు. ఐటీఆర్ ఫైలింగ్.. ట్యాక్స్ రీఫండ్ డిపాజిట్ మెసేజ్ ను స్క్రీన్ షాట్ రూపంలో షేర్ చేశారు.

ట్యాక్స్ రీఫండ్ ఇంత వేగంగా ప్రాసెస్ చేయటాన్ని తాను ఇప్పటివరకు చూడలేదన్నారు. జులై 27న ఉదయం వేళలో నిర్ణయ్ కపూర్ ఐటీ రిటర్న్ దాఖలు చేస్తే.. అదే రోజు సాయంత్రానికి ట్యాక్స్ రీఫండ్ డిపాజిట్ అయినట్లుగా మెసేజ్ లు వచ్చినట్లుగా పేర్కొన్నారు.

గతంలో ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత రీఫండ్ మొత్తాన్ని వారాల తర్వాత కానీ బ్యాంక్ అకౌంట్ కు డిపాజిట్ అయ్యేది కాదు. కానీ.. ఐటీ శాఖలో అంతర్గతంగా చేపట్టిన సంస్కరణల కారణంగా రీఫండ్ జెట్ స్పీడ్ లో జరుగుతుందని చెబుతున్నారు. మొత్తంగా 2023-24 అసెస్ మెంట్ ఇయర్ కు గాను దాఖలు చేయాల్సిన ఐటీఆర్ ను వెంటనే దాఖలు చేయటం ద్వారా పైన్ ముప్పు నుంచి తప్పించుకునే వీలుందన్న విషయాన్ని మర్చిపోవద్దు.

మదనపల్లె మార్కెట్‌లో టమాటా రికార్డు మోత.. కిలో రూ.196



మదనపల్లె : అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్‌లో టమాటా ధర రికార్డు మోత మోగింది. శనివారం కిలో నాణ్యమైన టమాటా రూ.196 పలికింది. అత్యల్పంగా కిలో రూ.140 ధరను నమోదు చేసింది..

దీంతో వినియోగదారుల్లో గుబులు మొదలైంది.

మదనపల్లె మార్కెట్‌కు శనివారం కేవలం 253 టన్నుల సరకు మాత్రమే వచ్చింది. బయట ప్రాంతాల్లో దిగుబడి లేకపోవడం, మదనపల్లె ప్రాంతంలో సీజన్ చివరి దశ కావడం వంటి కారణాలతో ధరలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని వ్యాపారులు, అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్‌లో మొదటి రకం కిలో టమాటా రూ. 160 - రూ. 196, రెండవ రకం రూ.120 - రూ.156 వరకు పలికింది. 25 కేజీల బుట్ట ధర రూ.4500 - రూ 4900తో వ్యాపారులు కొనుగోలు చేశారు..

మణిపూర్ ఘటనపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

పరవాడ, (విశాఖ సమాచారమ్): మణిపూర్ లో మహిళలు పైన జరుగుతున్న అత్యాచారాలు మానభంగాలకు పాల్పడుతున్న సంఘవిద్రోహ శక్తులు పైన వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పరవాడ మండలం పెదముసిడివాడ గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ అంగన్వాడీ యూనియన్ నాయకులు రమణి మాట్లాడుతూ మే 4వ తేదీన మణిపూర్ లో మహిళలపై సామూహిక అత్యాచారాలు మానవత్వాన్ని మంటగలిపే విధంగా మహిళలు నగ్న ప్రదర్శన జరిపి అందులో ఇద్దరు మహిళలను చంపేయడం చాలా దారుణమైన సంఘటన జరగడంతో యావత్ దేశంలో ప్రజలందరూ సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని ఎందువల్ల అంటే గడిచిన కొన్ని రోజులుగా మణిపూర్ లో జరుగుతున్న హత్యలు అత్యాచారాలు మాన బంగాలను పాల్పడుతున్న సంఘ విద్రోహ శక్తులు పైన బిజెపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయమని అలాగే గిరిజన జాతులు మధ్య చిచ్చులు పెట్టే రెచ్చగొట్టి ఆ పేరుతో గిరిజనులు, మహిళలపై అత్యాచారాలు, మానభంగాల, నగ్నంగా ఊరేగించడాలు, గృహ దహనాలుకు పాల్పడ్డాన్ని దేశ ప్రజలందరూ ఖండించాలని అలాగే దీని వెనుక ఉన్న మైనింగ్ మాఫియా, కార్పొరేట్ కంపెనీలు ఈ దుర్మార్గాలకు తెగబడుతున్నాయి, ఇలాంటి సందర్భంలో వీరిని సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలి. అలాగే మంగళగిరిలో మొన్న గిరిజన బాలికపై జరిగిన అత్యాచారాన్ని కూడా ఖండించాలని అలాగే మహిళ గిరిజనులు పైన బిజెపి కేంద్రం ప్రభుత్వం మరియు మన రాష్ట్ర ప్రభుత్వం అండతో సాగిస్తున్న దమనకాండని మనమందరం ఎదిరించవలసిన అవసరం ఎంతైనా ఉందని కావున ఆ దిశగా ఈ పుట్టకైనా గిరిజన మహిళలు పైన జరుగుతున్న దాడులకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తామన అని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు అక్కమ్మ, లక్ష్మి, భూలక్ష్మి, పార్వతి, కనక, రత్నమాల, దేవి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమానికి సరైన చిరునామా సైకిల్ పంపిణీ

2500 సైకిళ్లను అందజేసిన అరబిందో ఫార్మా ఫౌండేషన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవతో, అరబిందో ఫార్మా ఫౌండేషన్ సౌజన్యంతో నియోజక వర్గంలోని 2500 మంది విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు.దీంతో సేవా భావం కలిగిన అరబిందో యాజమాన్యం.. ప్రజలకు మేలు చేయాలన్న అమర్నాథ్ సంకల్పం కలిసి చిన్నారులు కళ్ళల్లో వెలుగులు నింపాయి. ఒక్కో సైకిల్ ఖరీదు సుమారు 6500 రూపాయలు.. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తున్న సామాన్యులు ఇంత మొత్తం చెల్లించి సైకిళ్లను కొనలేని పరిస్థితి.. సుదూర ప్రాంతాల నుంచి ఆటోల్లో, బస్సుల్లో ప్రయాణించి ఆపసోపాలు పడుతూ పాఠశాలకు చేరుకునే చిన్నారులకు ఈ సైకిళ్ళు ఎంతో ఊరట కలిగించనున్నాయి. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు అందుకుంటున్న అరబిందో ఫార్మా యాజమాన్యం స్కూల్ పిల్లలకు ఏడైనా మంచి చేయాలని భావిస్తున్న సమయంలో అమర్నాథ్ చొరవ తీసుకొని సైకిళ్లు పంపిణీ చేస్తే బాగుంటుందని సూచించారు. వెంటనే అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ నిత్యానంద రెడ్డి దానికి ఆమోదం ముద్ర వేశారు. సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి టాటా కంపెనీకి చెందిన 2,500 సైకిళ్లను కొనుగోలు చేసి శనివారం స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్లో ఏర్పాటుచేసినకార్యక్రమంలో మంత్రి అమర్నాథ్, నిత్యానంద రెడ్డి చేతుల మీదుగా 9,10 చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేసిన అరబంధం ఫార్మా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయ ఉద్దేశంతో తాను ఈ కార్యక్రమం చేపట్టడం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో 'అరబిందో' సేవా కార్యక్రమాలను అందజేస్తుందని చెప్పారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా స్కూల్ పిల్లలకు ఉచితంగా భోజనం అందజేస్తుందని, రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్ లు రోగులను అదుకుంటున్నాయంటే కారణం కూడా అరబిందో యాజమాన్యం అని ఆయన చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్లు, కళ్యాణమండపాలు వంటివి అనేకం నిర్మించారని అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాలు కింద వందల కోట్ల రూపాయల ఖర్చు చేసిన అరబిందో యాజమాన్య%శీ% సేవలు నిరుపమానమని అన్నారు. అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రోత్సహించడం కోసం ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమైన అన్నారు. సేవా కార్యక్రమాలకు ముందుండే అరబిందో ఫార్మావైస్ చైర్మన్ నిత్యానంద రెడ్డిని ఆమె అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని అనకాపల్లి నియోజకవర్గంలో చేపట్టాలని ఆమె కోరారు.

అరబిందో ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ అయిన

నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నా, తను సహకరిస్తానని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇచ్చిన సైకిళ్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, అనకాపల్లి నియోజకవర్గంలో ఇంత భారీ సేవా కార్యక్రమం ఎప్పుడూ చూడలేదని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకుఅమర్నాథ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు.

వైఎస్ఆర్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి చరిత్రలో నిలిచిపోయే మేలు చేయాలని ఎప్పుడూ తపన పడుతుంటారని, దానికి నిత్యానంద రెడ్డి వంటి సేవా భావం కలిగిన వ్యక్తులు తోడైతే నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందనటంలో ఏమాత్రం అనుమానం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జాబుల ప్రసన్న లక్ష్మి రమేష్ అధ్యక్షత వహించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి సినీ నటి జయసుధ..?

తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలోని పార్టీలు అన్నీ చేరికలపై దృష్టిపెట్టాయి. ఈ క్రమంలోనే ప్రముఖ సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిశారు. దీంతో జయసుధ బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కిషన్ రెడ్డితో చర్చించినట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయసుధ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ టికెట్ పై 2009లో సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

బీజేపీలో చేరేందుకు జయసుధ గతంలోనూ చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. ఉత్తర తెలంగాణకు చెందిన ఓ నిర్మాతతో కలిసి బీజేపీ నేతలను కలిసినట్లు సమాచారం. పార్టీ చేరికల కమిటీతో జయసుధ చర్చలు జరిపారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, అప్పట్లో జరిగిన ఈ చర్చల తర్వాత అటు బీజేపీ కానీ ఇటు జయసుధ కానీ ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. చర్చల సందర్భంగా పార్టీలో చేరే విషయంపై జయసుధ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని బీజేపీ నాయకులు గతంలో పేర్కొన్నారు. తాజాగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలవడంతో జయసుధ త్వరలోనే కాషాయ కండువా కప్పుకోనున్నారని ప్రచారం జరుగుతోంది.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తుమ్మపాల గ్రామంలో ఉన్న షేర్ మాక్స్, పరస్పర సహాయ సహకార మహిళా పొదుపు సంఘం మహిళ సభ సంస్థ ప్రాంగణంలో శనివారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్ లూపిన్ ఫార్మా కంపెనీ వారు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలందరూ సంఘటితంగా ఉండి చిరుధాన్యాల పంటలను పండిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారన్నారు. చిరుధాన్యాలు ఆరోగ్యపరంమైన జీవితానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు. మ్యాక్స్ సొసైటీ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా ముందుండి నడిపించాలని ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్నారని విజయ కుమార్ అన్నారు. షేర్ మాక్స్ సీఈవో కర్రి జోగి నాయుడు మాట్లాడుతూ 28 వసంతాలు పూర్తిచేసుకుని 29వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ యొక్క సంఘం యొక్క లావాదేవీలు అన్ని మహిళలే నిర్వహించడం జరుగుతుందని మహిళలు ముందుండి నడిపిస్తున్నటువంటి బ్యాంకు ఇదని అప్పులు వడ్డీలే కాకుండా సామాజిక కార్యక్రమాలు అయినటువంటి మొక్కలు నాటడం సమాజ సేవ వంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే చిరుధాన్యాలు తో చేసినటువంటి వంటలు చిరుధాన్యాలు గురించి వివరించారు అనంతరం వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహిళా మణులు అందరికీ రాంకీ ఫౌండేషన్ శ్రీకాంత్ చేతుల మీదుగా చిరు సత్కారం చేశారు. నక్కపల్లి అనకాపల్లి కసింకోట నర్సీపట్నం చోడవరం మాడుగుల మండలాలకు సంబంధించిన మహిళా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సౌకర్యాలు కొరవడి.. రిజిస్ట్రేషన్లు తడబడి

సామాన్యులు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగకుండా ఆయా పనులు గ్రామ సచివాలయాల్లోనే ప్రారంభిస్తున్నాం.. ఇకపై ఇళ్లు, భూములు అమ్మినా, కొన్నా సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ల సేవలు అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించినా క్షేత్రస్థాయిలో దీనికి భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అరకొర సౌకర్యాల నడుమ రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరగక కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ జిల్లాలోని 121 గ్రామాల్లో 105 సచివాలయాల్లో గత నెల నుంచి రిజిస్ట్రేషన్ల సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే అత్యధికులు వీటిపై అసక్తి చూపడం లేదు. రిజిస్ట్రేషన్ సంబంధిత పనులకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకే వెళుతున్నారు. గ్రామ సచివాలయాల్లో ఈ ప్రక్రియ ప్రారంభించిన కొత్తలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి అధికారులు, సిబ్బందిని తీసుకువెళ్లి ఒక్కో రిజిస్ట్రేషన్లను పైలట్గా పూర్తిచేయించినా ఆ తర్వాత ఒక్క రిజిస్ట్రేషన్ కూడా ఇక్కడ చేయకపోవడం గమనార్హం. సచివాలయాల వారీగా యూజర్, లాగిన్ పాస్వర్డులు ఇచ్చినా ప్రస్తుతం సచివాలయాల్లో కేవలం సేల్, గిఫ్టు, మార్ట్గేజ్, వీలునామాల్లో కొన్ని సేవలు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. పైగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన స్కానర్, హైస్పీడ్ నెట్ అందుబాటులో లేకపోవడంతో కూడా రిజిస్ట్రేషన్లు జరగకపోడానికి కారణంగా నిలుస్తోంది.

అందుబాటులోకి వస్తాయని చెప్పినా..

జిల్లావ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో గత నెల 25 నుంచి పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఉన్నతాధికారులు చెప్పి నెల రోజుల దాటినా అమలుకి రాలేదు. సాధారణంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో వంద రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. వాటిలో సేల్డీడ్లో 20, మార్ట్గేజ్లో సుమారు 20 రకాలు సేవలతో పాటు ఇంకా పలు సేవలు అందుబాటులో ఉంటే గ్రామ సచివాలయాల్లో కొన్నింటిని మాత్రమే అమల్లోకి తెచ్చారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తేవడంతో మొదట్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన ఆయా గ్రామాల రిజిస్ట్రేషన్ల దస్తావేజులను సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రక్రియను పూర్తిచేశారు. అనంతరం గ్రామాల వారీగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెప్పే క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కక్షిదారుల రిజిస్ట్రేషన్లను చేయకుండా వారిని సచివాలయాల్లో చేయించుకోవాలంటూ పంపేయడంతో వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ కారణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

నేటికీ అరకొర సౌకర్యాలే...

ప్రత్యేక డివైజ్లు, స్కానర్లు వంటి అనేక ఆధునిక పరికరాలు సచివాలయాలకు చేరలేదు. ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి తగిన సామగ్రి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి వస్తుండడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో డివైజ్లు, కెమెరాలు తీసుకెళ్లి పనులు పూర్తిచేశారు. ఈకెవైసీకి ఉపయోగించే ప్రత్యేక యంత్ర డివైజ్, ఫొటో తీసేందుకు వెబ్ కెమెరాలు ఇటీవలే గ్రామ సచివాలయాలకు చేరాయి. మరోవైపు స్కానర్లు కొత్తవి రావాలని ఉద్యోగులు చెబుతున్నారు. కాకినాడ నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మూడు కంప్యూటర్లకు చెందిన హైస్పీడ్ నెట్ ఉపయోగిస్తున్నా తరచుగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. అలాంటిది మారుమూల గ్రామాల్లో ఒకే రకమైన నెట్ కేబుల్తో హైస్పీడ్ నెట్ ఎలా సాధ్యమని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

అమ్మో సచివాలయంలోనా..

సచివాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ విషయాలపై అంతగా అవగాహన లేదని, ఒక్కోసారి ఏదైనా భూ సమస్యపై సందేహంతో వారిని సంప్రదిస్తే తమకు తెలియదని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలని వారే సూచిస్తున్నారని పేరు చెప్పడానికి నిరాకరించిన తూరంగి ప్రాంతానికి చెందిన ఓ కక్షిదారుడు చెప్పారు. ఇప్పటికే సచివాలయాల వారీగా యూజర్ కోడ్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలుపెట్టిన సంబంధిత డాక్యుమెంట్లో ఏమాత్రం తప్పులు దొర్లినా కక్షిదారులు సరిచేసుకునేందుకు రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందనే సందేహంతో ఉన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ కార్యదర్శులకు ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చినా రిజిస్ట్రేషన్ ప్రక్రియపై వారికింకా పూర్తిస్థాయిలో అవగాహన రాలేదని సమాచారం. ఒక్కోసారి డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగే ప్రమాదం ఉందని, నిషేధిత భూముల నంబర్లు మార్చి చేయించుకునే అవకాశం ఉందనే సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఈ తనిఖీతర్లలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రస్తుతానికి అటకెక్కనట్లేనని భావిస్తున్నారు.

నాయనా కిరణ్ లేవరా

ఆ యువకుడు విదేశాలకు వెళ్లి రెండున్నరేళ్లయింది. చెట్టంత కొడుకుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమ్మానాన్నలకు చివరికి విగత జీవినాటే కనిపించాడు. కడసారి చూపు కూడా దక్కలేదన్న బాధతో 'లేవరా నాయనా' అంటూ తల్లి... లేవరా కిరణ్ అంటూ తండ్రి పిలిచి పిలిచి అలసిపోయారు.. తమ బిడ్డ ఇక ఎప్పటికీ లేవడని గుర్తొచ్చినప్పుడల్లా పొగిలిపొగిలి ఏడ్చారు. తల్లిదండ్రులను ఓదార్చడానికి స్థానికులు ప్రయత్నించినా ఆ మనోవేదనను, కన్నీటిని ఎవరూ ఆపలేకపోయారు. ఆ దృశ్యాన్ని చూసి స్నేహితులు కంటతడి పెట్టారు.

చేబ్రోలు మండల పరిధిలోని గొడవర్రు గ్రామానికి చెందిన ఆరాధ్యుల కిరణ్ ఎంఎస్ చదవడానికి లండన్ వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురై జూన్ 26న మృతి చెందిన విషయం తెల్సిందే. లండన్లోని ప్రవాస భారతీయుల సహకారంతో విమానంలో కిరణ్ మృతదేహాన్ని హైదరాబాద్లోని శంషాబాద్ ఎయిర్పోర్టుకు, అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో శుక్రవారం తెల్లవారుజామున ఇంటికి తీసుకొచ్చారు.

ఆరాధ్యుల యజ్ఞనారాయణ, భూలక్ష్మి దంపతుల చిన్న కొడుకు కిరణ్కుమార్. చిన్నతనం నుంచి చదువులో ముందుండేవాడు. పదో తరగతి వరకు చేబ్రోలులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్మీడియెట్ గుంటూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో చేరి అక్కడ కూడా ప్రథమ శ్రేణిలో పాసయ్యాడు. ఎలూరులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సు పూర్తి చేసి పట్టా అందుకున్నాడు. అన్నంతరం ఓ బహుళ జాతి కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు. హైదరాబాద్లో ఉండి ఏడాది పాటు ఓ కంపెనీలో పని చేసి కొంత ఆదాయ వనరులు సమకూర్చుకున్న అనంతరం లండన్లో ఎంఎస్ చేస్తానని తల్లిదండ్రులకు చెప్పాడు. దీనికి వారు అంగీకరించారు. రెండున్నరేళ్ల క్రితం చివరి సారిగా అమ్మానాన్నల ఆశీస్సులు తీసుకుని లండన్కు వెళ్లాడు. అప్పటి నుంచి రోజు మార్చి రోజు అమ్మానాన్నలతో వీడియో కాల్స్ ద్వారా మాట్లాడుతూ వారి యోగక్షేమాలు విచారించేవాడు.

నాన్న మౌన వేదన...

ఉన్నత విద్యను పూర్తి చేశానని, త్వరలోనే ఉద్యోగం వస్తుందని చెప్పడంతో ఆ తండ్రి ఆనందంతో పొంగిపోయారు. అయితే రోజులు కూడా గడవక ముందే ఓ విషాద వార్త ఆ కుటుంబాన్ని కుదేలు చేసింది. రోడ్డు ప్రమాదంలో కిరణ్కు తీవ్ర గాయాలయ్యాయని లండన్లోని అతని స్నేహితుల ద్వారా తండ్రి యజ్ఞనారాయణకు సమాచారం అందింది. దీంతో ఆయన తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కొద్ది రోజుల తర్వాత కుమారుడు మృతి చెందాడనే పిడుగులాంటి వార్త విన్న ఆ తండ్రి నిశ్చేష్టులయ్యారు. కొడుకు మృతదేహం స్వదేశానికి రావడానికి అటంకాలు ఎదురవడం, రోజుల సమయం పట్టే అవకాశం ఉండడంతో ఆయన ఈ విషయాన్ని భార్య భూలక్ష్మికి చెప్పలేదు. మనోవేదనను గుండెల్లోనే అణచుకుని మౌనంగానే రోదించారు. సరిగ్గా కిరణ్ మృతి చెందిన నెల తర్వాత మృతదేహం స్వదేశానికి వస్తుండడంతో అసలు విషయాన్ని భార్యకు, మిగతా కుటుంబ సభ్యులకు చెప్పారు. దీంతో ఆమె గుండెలవిసేలా రోదించారు. కిరణ్ అంత్యక్రియలను గొడవర్రు హిందూ శ్మశానవాటికలో శుక్రవారం నిర్వహించారు. బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్థులు ఆ యువకుడికి కన్నీటి వీడ్కోలు పలికారు.

నేడు అనకాపల్లిలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జూలై 30న వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళల సమస్యలపై స్థానిక వివేకానంద నగర్ లో ఉన్న దొడ్డి రామునాయుడు భవనంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు ఎం నాగ శేషు, సిహెచ్ రూపా దేవి, జి పరలక్ష్మి, వి సత్యవతి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్ రావు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి హాజరు అవుతారని ఈ వివిధ రంగాల్లో మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారని మహిళా కార్మికులు ఉద్యోగులు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు తక్కువ వేతనాలు వివక్షతను ఎదుర్కొంటున్నారని అసంఘటిత రంగంలో ఉన్న మహిళ ఉద్యోగులు కార్మికులు ఎటువంటి చట్టాలు అమలు కావడం లేదని వీటిపై భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుటకు జరుగు సదస్సుకి సంఘటిత అసంఘటిత రంగ మహిళ ఉద్యోగులు కార్మికులు ప్రభుత్వ స్కీములల్లో పనిచేసే వారు పాపింగ్ మాల్స్ అస్పత్రిలో పనిచేసే మహిళా ఉద్యోగులు హాజరుకావాలని అనకాపల్లి శ్రామిక మహిళ సమన్వయ కమిటీ తెలిపింది.

విద్యార్థుల వ్యక్తిగత భద్రతపై రెడ్ క్రాస్ అవగాహన

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం కలెక్టర్,ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యక్తిగత భద్రత,ఆరోగ్యం, భవిష్యత్తు కార్యాచరణ పలు అంశాలపై ... అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 8,9,10 తరగతిలో విద్యార్థులు స్వచ్ఛందంగా రెడ్ క్రాస్ లో వాలంటీర్లుగా చేరేందుకు ముందుకు వచ్చారు.ప్రతి బుధవారం శనివారం ఆశ్రమ పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు జయలక్ష్మి,గౌరీ శంకర్, సూర్యారావు కోఆర్డినేటర్ లోహితన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిష్ణపురం బాలికల...ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా

'పోలవరం'పై చంద్రబాబుది ఆస్కార్ లెవల్ నటన : వ్యాఖ్యలు

విజయవాడ: చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో అన్నీ అబద్ధాలేనని మండిపడ్డరు మంత్రి అంబటి రాంబాబు కాపర్ డ్యాంలు, స్పిల్ వే నిర్మాణం పూర్తికాకుండానే దయాఫ్రం వాల్ నిర్మించారని ఆరోపణలు చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రాజెక్టుల గురించి క్షణం కూడా ఆలోచించలేదేమని అంబటి ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అంబటి చంద్రబాబుకు కౌంటర్గా మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు అన్నీ అవాస్తవాలేనని మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పెట్టి చంద్రబాబు ఆస్కార్ లెవల్ లో నటించారని ఎద్దేవా చేశారు. మహానటుడని ఎన్టీఆర్‌ను అంటుంటారు కానీ తన జీవితంలో చంద్రబాబులా నటించిన వారిని ఇప్పటి వరకూ చూడలేదని మంత్రి అన్నారు. అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో కూర్చున్న తర్వాత చంద్రబాబుకు పోలవరం ప్రాజెక్టు గుర్తుకు వచ్చిందని విమర్శించారు. తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఒక్క క్షణం కూడా ఈ ప్రాజెక్టు గురించి ఆలోచించలేదేమని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టు పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. చంద్రబాబు ఆరోపణలపై మంత్రి అంబటి రాంబాబు శనివారం స్పందించారు. మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో చంద్రబాబుకు కౌంటర్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఏర్పడేనాటికి పోలవరం ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందనే వివరాలను మంత్రి అంబటి ఈ ప్రజెంటేషన్ లో వివరించారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా రెండు కాపర్ డ్యాంలు, స్పిల్ వే, డయాఫ్రం వాల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని గుర్తుచేశారు. కృతజ్ఞతంగా నదిని సృష్టించాలని, దాని కోసం భూమిని తవ్వాలని చెప్పారు. ఇదంతా పూర్తిచేసి, కాపర్ డ్యాంల నిర్మాణం కూడా పూర్తయ్యాక నిర్మించాల్సిన డయాఫ్రం వాల్‌ను చంద్రబాబు తొందరపడి ముందే కట్టించారని విమర్శించారు. స్పిల్ వేలో కూడా ఒక్క గేటు మాత్రమే.. అది కూడా ఇంటి నిర్మాణంలో పునాదులు లేపిన తర్వాత గుమ్మాలు పెట్టినట్టు పెట్టించారని మండిపడ్డారు. చుట్టూ వాల్ లేకుండా రెండు పిల్లర్లు లేపి మధ్యలో గేటు పెట్టింది ప్రాజెక్టు పూర్తిచేశామని భజన చేసుకున్నారని విమర్శించారు.

బాణసంచా గోడౌన్ లో భారీ పేలుడు.. తమిళనాడులో నలుగురి మృతి

తమిళనాడులోని బాణసంచా గోడౌన్ లో భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి గోడౌన్ బిల్డింగ్ సహా చుట్టుపక్కల మరో ఐదు ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ దుర్ఘటనలో గోడౌన్ సిబ్బంది నలుగురు చనిపోయారని అధికారులు తెలిపారు.

కృష్ణగిరి పాతపేటలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీ గోడౌన్ లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గోడౌన్ కు నిప్పంటుకోవడంతో భారీ పేలుడు సంభవించింది. దీంతో నలుగురు చనిపోగా మరో 20 మంది గాయపడ్డారు. బాధితులను ఆసుపత్రికి తరలించామని, బిల్డింగ్ శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం వెతుకుతున్నామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

అనకాపల్లి పట్టణంలో టీడీపీకి మెజారిటీ వచ్చిందనే ప్రజలపై అమర్నాథ్ కక్ష కట్టారు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2019 ఎన్నికలలో అనకాపల్లి పట్టణంలో టీడీపీకి మెజారిటీ వచ్చిందనే పట్టణ ప్రజలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ కక్ష కట్టారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్ల అనకాపల్లి పట్టణంలోని మురుగు నీరు ఎక్కడకి వెళ్లక పట్టణం మురుగు నీటి మయం అయ్యిందని ఆరోపించారు.గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి ని భ్రష్టుపట్టించారనీ ఆరోపించారు. శుద్ధి చేయకుండా మురుగు నీరు పంటలకు వెళ్తే పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు. ప్లాంట్ నీ మరమ్మతులు చేయకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ రోజు అనకాపల్లి మండలం శంకరం గ్రామంలోని మరమ్మత్తులకు గురైన జీవీఎంసీ మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పై ఆయన మంత్రి గుడివాడ అమర్నాథ్ కు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.గత టీడీపీ హయంలో శంకరం గ్రామంలో 29కోట్ల రూపాయిలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ను ఏర్పాటు చేశామని, పట్టణంలోని మురుగు నీటిని ఇక్కడ శుద్ధి చేసి పంటలకు అందించేవారు అని అన్నారు.కానీ వైకాప అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్లాంట్ ను పట్టించుకోవడం లేదని,దీనివలన పట్టణం మురుగు నీటి మయం అయ్యి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని ఆరోపించారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ , జీవీఎంసీ అధికారుల వైఖరి వల్లే అనకాపల్లి పట్టణం దోమలపల్లిగా మారుతుందని ఆరోపించారు.ప్లాంట్ ను వెంటనే మరమ్మతులు చేయకపోతే మంత్రి అమర్నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పంట కాలువలు పూడిక తీయకపోతే పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొర్రా నాగ రాజుతదితరులు పాల్గొన్నారు.

ఒళ్లంతా రక్తం, పంటిగాట్లు.. పదకొండేళ్ల చిన్నారిపై దారుణం

మధ్యప్రదేశ్ లో పదకొండేళ్ల చిన్నారిపై దుండగులు దారుణ అత్యాచారానికి పాల్పడ్డారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన బాలికను సమీపంలోని అడవిలోకి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టారు. రాత్రి వరకూ చిన్నారి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించి చుట్టుపక్కల వెతకడం మొదలుపెట్టారు. చివరకు మరుసటి రోజు ఇంటికి దగ్గర్లోని అడవిలో పాపను దారుణ స్థితిలో గుర్తించారు.

రక్తపుమడుగులో కనిపించిన కూతురును చూసి కన్నీరుమున్నీరయ్యారు.. పాప శరీరంపై ఎక్కడ చూసినా పంటిగాట్లే ఉన్నాయని స్థానికులు తెలిపారు. చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించామన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి బెడ్ పైన చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోందని వివరించారు.

సాత్నా జిల్లాలోని మైహర్ టౌన్ ఆర్కండీ టౌన్ షిప్ లో ఈ ఘోరం చోటుచేసుకుంది. ఈ టౌన్ షిప్ లో గురువారం ఓ బాలిక కనిపించకుండా పోయింది. రాత్రి వరకూ పాప తిరిగి రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన తల్లిదండ్రులు.. చుట్టుపక్కల వెతికారు. టౌన్ షిప్ కు దగ్గర్లోనే ప్రఖ్యాతి పొందిన శారదా మాత ఆలయం ఉంది. ఆలయం పక్కనే ఉన్న అడవిలో పాప చావుబతుకుల మధ్య స్థానికులకు కనిపించింది. రక్తపు మడుగులో పాపను చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఇంతలో అక్కడికి చేరుకున్న పోలీసులు పాపను ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు అనుమానితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనపై ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశామని, నిందితులను చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

రూ.2కోట్ల 51 లక్షల 85 వేల బ్యాంకు లింకేజ్ పంపిణీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): 175 స్వయం సహాయ సంఘాలకు రూ.2 కోట్ల 51 లక్షల 85 బ్యాంకు లింకేజి చెక్కును జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పి వి అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు: పంపిణీ చేసారు. హుకుంపేట మండలం లోని 60 సంఘాలకు రూ.1కోటి, 28 లక్షల 85, ముంచంగి పుట్టు మండలంలోని 115 సంఘాలకు రూ.1కోటి 23 లక్షలు చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, ఎపిఎంలు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 76 అర్జీలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో నిర్వహించిన స్పందనకు 76 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మంజూరు. సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, భూ సమస్యలపై అత్యధికంగా వినతిపత్రాలను అందాయి.

స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు

2018 నుండి 2020 వరకు నిర్మించిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయాలని ముంచంగి పుట్టు మండలం జర్జుల గ్రామ పంచాయతీ సర్పంచ్ డి. పొర్తిమ వినతి పత్రం సమర్పించారు. బుర్జగుంట, కులబిరు, నిరగంపుట్టు, పెద తమ్మంగుల గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.

పాడేరు మండలం వర్తనాపల్లి కాలనీకి తాగునీటి సదుపాయం కల్పించాలని శక్తి కీర్తి వినతి పత్రం అందజేసారు.

డుంబ్రిగుడ మండలం గుంటసీమ పంచాయతీ తడ్డ గ్రామస్తులు పి.నర్సయ్య తదితరులు తడ్డ గ్రామం నుండి తూటంగికి తూటంగి గ్రామం నుండి నేరేడు వలస గ్రామాలకు రోడ్లు నిర్మించాలని కోరారు.

అరకు వ్యాలీ మండలం బొండాం పంచాయతీ పరిధిలోని నిన్నిమామిడి, రంగిని వలస గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచ్ దురియా భాస్కరరావు వినతి పత్రం సమర్పించారు.

డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి సిసి రోడ్డు, డ్రైనేజ్ మంజూరు చేయాలని సర్పంచ్ జి.కమల దరఖాస్తును అందజేసారు.

వై.రామవరం మండల కేంద్రానికి చెందిన పల్లాల రవి కుమారి, తన కుమారుడు శశి కిరణ్ పేరును రేషన్ కార్డులో నమోదు చేయాలని దరఖాస్తును సమర్పించారు.

కొయ్యూరు మండలం చిట్టెం పాడు హైస్కూలు వెళ్లే మార్గం లో సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తుడు టి.రమణ బాబు కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి.ఎస్.నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, కాఫీ ఎడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకాపా రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి గోపి పుట్టినరోజు వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొల్లవానిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గొల్లి అమ్మలు తనయుడు యంగ్ & డైనమిక్ లీడర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి గొల్లి గోపి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి సివిస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బహుశా అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల నవ్యాసిరావు పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేవదాస్ కనకాల జయంతి (జూలై 30)

దేవదాస్ కనకాల నటుడు, దర్శకుడు, నట శిక్షకుడు. నాటక దర్శకత్వం నుండి సినిమా దర్శకునిగా ఎదిగాడు. పూణే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో విద్య అభ్యసించిన తొలితరం తెలుగువారిలో దేవదాస్ కనకాల ఒకరు. దేవదాస్ కనకాల 1945లో జూలై 30 న యానం చిరుదలోని కనకాల పేట లో జన్మించారు. ఈయన తండ్రి కనకాల తాతయ్య నాయుడు, యానాంగ్రెంచి పరిపాలనలో ఉన్నప్పుడు యానాం యం.యల్.ఎ.గా చేసారు. తల్లి మహాలక్షమ్మ.

విశాఖపట్టణం లోని ఎ.వి.యస్ కాలేజిలో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం లో థియేటర్ ఆర్ట్స్ చదివారు. సాంగ్ అండ్ డ్రామా కేంద్ర ప్రభుత్వ పబ్లిసిటి డివిజన్ లో నటుడిగా ఉద్యోగ జీవితాన్ని ఆరంభించారు.

1971 నవంబరు 21న లక్ష్మీదేవి కనకాల తో దేవదాస్ కనకాల ప్రేమ వివాహం జరిగింది. ఆవిడ కూడా నటి, నట శిక్షకురాలు. వీరికి ఒక కుమారుడు (రాజీవ్ కనకాల), ఒక కుమార్తె (శ్రీలక్ష్మి కనకాల) ఉన్నారు. రాజీవ్ వివాహం ప్రముఖ టివీ యాంకర్ సుమ తో, శ్రీలక్ష్మీ వివాహం నాటకరంగ అధ్యాపకుడు డా. పెద్ది రామారావుతో జరిగింది. వీరివి కూడా ప్రేమ వివాహాలే.

కొన్నిరోజులకే ఉద్యోగానికి రాజినామా చేసి ఓ సీత కథలాంటి పలు తెలుగు చలన చిత్రాల్లో ముఖ్యపాత్రగా పోషించారు. అంతేకాకుండా చలిచీమలు వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. అడయార్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ (మద్రాస్) లో ఎ.ఆర్.కృష్ణ సారథ్యంలో నడిచిన ఆంధ్రప్రదేశ్ రిపర్టరీలోను, మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లోను అధ్యాపకునిగా, తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖలో అధ్యాపకునిగా, శాఖాధిపతిగా పనిచేశారు. నట శిక్షణ ఇవ్వడంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న దేవదాస్ వద్ద రజనీకాంత్, చిరంజివి, రాజేంద్ర ప్రసాద్,శుభలేఖ సుధాకర్, నాజర్, ప్రదీప్ శక్తి, భానుచందర్, అరుణ్‌పాండ్యన్, రాంకీ, రఘువరన్ వంటి సినీ నటులతోపాటు, టీవీలో ఉన్న నటులంతా నట శిక్షణ పొందారు.

దూరదర్శన్ కోసం ఈయన దర్శకత్వం వహించినరాజశేఖర చరిత్ర, డామిట్ కథ అడ్డం తిరిగింది మొదలగు సీరియల్స్ విశేష ప్రజాదరణ పొంది, అనేక బహుమతులను అందుకున్నాయి. ప్రస్తుతం ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే నట శిక్షణాలయాన్ని స్థాపించి అనేక వర్తమాన నటులను తీర్చిదిద్దారు.

భరత్ అనే నేను (2018) ఈయన నటించిన చివరి సినిమా. ఈయన 2 ఆగస్ట్ 2019 లో మరణించారు.

డా. జొన్నకూటి వి ప్రమోద్ కుమార్.
9490833108

అవినీతికి దగ్గరగా అభివృద్ధికి దూరంగా....

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పంతో విశాఖపట్నం ను రాజధానిగా చేసి ఇక్కడినుంచి పరిపాలన చేస్తామన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటలను విశాఖవాసులు ఎంతగానో స్వాగతించారు. దీనికి అనుగుణంగా మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రస్తుత విశాఖ నగరపాలక కమిషనర్ తో సహా ఉన్నతాధికారులు ఎంతో నిబద్ధతతో పనిచేస్తుంటే కొంతమంది అవినీతిపరులైన అధికారులతో జీవీఎంసీకి తీరని మచ్చ చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేకించి రెవెన్యూ విభాగంలో ఉన్న వారిపై ఆరోపణలు వస్తుంటే ఉన్నతాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. విశాఖ మహావిశాఖ నగరపాలక సంస్థ జోన్ 3 లోని రెవెన్యూ శాఖపై ఆరోపణల అధికమవుతున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న ఓ అధికారిని దిగువ స్థాయి నుంచి వచ్చారు.

సీతమ్మధార పంటి అత్యంత ఖరీదైన స్థలాలు ఉన్న ప్రాంతం కావడంతో ధనికులు అధికంగా ఉన్న ఏరియా అవడంతో అవిడ ఆడిందే ఆట పాడిందే పాటగా అవుతుందని తమ కార్యాలయంలోనే విమర్శలు గుప్పిస్తున్నారు. మధ్యతరగతి వారిని కూడా పదిలిపెట్టడం లేదని ,ఎవైనా అంటే అధికారులో ఉన్న పెద్ద అండదండలు ఉన్నాయని ,అతి సెయోక్తులు వ్యక్తులు పలుకుతారట. ఇంతకీ ఉమి ఏం చేస్తున్నారో ఒకసారి పరిశీలిద్దాం. ఎవరైనా సరే ఇల్లు కట్టుకొని పన్ను వేయాలని చెప్పినా లేదా స్థలం కొనుగోలు చేసి వీకెండ్ లాండ్ టాక్స్ కావాలని కోరిన వారి దగ్గర ముందుగా ఆమెకు ఆమె ముడితెగాని పనులు ముందుకు సాగనివ్వరు. అదే ఎందుకు నిజాయితీగా అన్ని నిబంధన ప్రకారం మేము స్థలాన్ని కొనుగోలు చేశాం లేదా ఇంటిని కొనుగోలు చేశాం అని చెప్పినా ఆమె వినరు. మీ మీద ఫిర్యాదు వచ్చింది ఆ స్థలం వివాదంలో ఉందట ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ మీరు చేయించుకున్న ...వేరొకరి పేరు కూడా రిజిస్ట్రేషన్ ఉంది .. అని అంటూ దరఖాస్తుదారులకు గుండెల్లో గుబులు పుట్టించేలా వ్యవహరిస్తారట. అమ్మో ఇదేదో మొత్తానికే నష్టం చేకూర్చేటట్టు ఉందని దరఖాస్తుదారులు ఆమె అడిగినంత ముడుపులు ఇస్తున్నట్లు పలువురు చెవులు కొరుకుంటున్నారు. ఆ ప్రాంతంలో అంత సొమ్ములు ఉండడం లేదా వేరే ప్రాంతం నుంచి వలస వచ్చి స్థలాలు ఇళ్లను కొనుగోలు చేసిన వారు కావడంతో అంత ఆమె చెప్పినట్టు వినడం తప్ప ఏ నాయకుడు వద్దకు కానీ.. ఉన్నతాధికారుల వద్దకు కానీ వెళ్లి తమ గోడు వెళ్ళబుచ్చటం లేదు. దీంతో కేవలం ఆమెకు వెలకు వచ్చే '' పక్క ఆదాయమే'''' లక్ష్యల్లో ఉంటుందని కార్యాలయంలో వారే గుసగుసలాడుకోవడం విశేషం. ఇంత చేస్తున్న ఆమెకు నిజంగా ఉన్నతాధికారులు, అధికార పార్టీలో ఉన్న కొంతమంది పెద్దలు అండదండలు ఉండడమే ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటువంటి ఫిర్యాదులు జాబాగా ఉన్నది అధికారుల దృష్టికి వెళ్లేందుకు చూస్తున్నట్టు తెలిసింది. విశాఖ కమిషనర్ గారు.. మాలాంటి వాళ్ల చాలామంది ఆమె బాధితులు ఉన్నారంటూ ఒకరిద్దరు చెప్పడం గమనార్హం.

కొంతమంది బాధితులు ఫిర్యాదు మేరకే విశాఖ నమాచారం జూన్ 2 రెవెన్యూ అధికారుల అక్రమాలపై వార్తలను ప్రచురించడం ప్రారంభించింది. జూన్ 2 రెవిన్యూ అధికారులు వలన బాధింపబడుతున్న ఎవరైనా సరే విశాఖ సమాచారం, తెలుగు దినపత్రిక కు తమ సమస్యను తెలియజేస్తూ వాటిని బహిర్గతం చేయాలని మా ఆకాంక్ష.

ఆగస్టులో ఆహ్లాదాన్ని ఇచ్చే అద్భుత పర్యాటక ప్రదేశాలు.. ఎక్కడో కాదు మన దేశంలోనే..

హైదరాబాద్: మీరు మీ బిజి లైఫ్‌కి కొంత బ్రేక్ ఇచ్చి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ని సందర్శించవచ్చు. హైదరాబాదీ లైఫ్ స్టైల్ మీకు ఎంతో నచ్చుతుంది. ముఖ్యంగా హైదరాబాదీ బిర్యానీని ఒక్క సారి రుచి చూస్తే జీవితంలో మళ్లీ మరచిపోలేరు. ఇంకా ఈ భాగ్యనగరంలో మీరు చార్మినార్, రామోజీ ఫిల్మ్ సిటీ, హుస్సేన్ సాగర్ లేక్‌లోని బుద్ధ విగ్రహం, ట్యాంక్ బండ్, గోల్కొండ కోట, సాలార్ జంగ్ మ్యూజియం, బిర్లా టెంపుల్, బిర్లా మ్యూజియం, ఎన్‌టీఆర్ గార్డెన్స్ వంటి అనేక ప్రదేశాలను సందర్శించవచ్చు.

ఢిల్లీ: ఆగస్టు నెల ఢిల్లీని సందర్శించడం చాలా ఉత్తమం. ఇక్కడ నుంచి కావాలంటే మీరు రాజస్థాన్‌లోని జైపూర్, ఉదయపూర్ ట్రిప్‌కి కూడా వెళ్లవచ్చు. దేశరాజధానిలో మీరు నహర్‌ఘర్ కోట, సిటీ ప్యాలెస్, లేక్ పిచోలా, ఎర్రకోట, కుతుబ్ మినార్, ఇండియా గేట్, లోటస్ టెంపుల్, జామా మసీద్, అక్షరధామ్ ఆలయం, నేషనల్ మ్యూజియం, జంతర్ మంతర్ అబ్జర్వేటరీ వంటి ప్రదేశాలను కూడా సందర్శించగలరు.

ముంబై: దేశ వాణిజ్య రాజధాని ముంబై నగరం ఆగస్టు నెలలో సందర్శించడం ఎంతో హాయినిస్తుంది. ఇక్కడి బీచ్ అందాలు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. ఇంకా ఇక్కడ ఉండే సిటీ కల్చర్, నైట్ లైఫ్ మీకు ఎంతో నచ్చుతాయి. అలాగే రుచికరమైన ఫుడ్ మీ నాలుకకు కూడా ఎంతో నచ్చేస్తుంది. ఇక్కడ మీరు గేట్‌వే ఆఫ్ ఇండియా, సంజయ్ గాంధీ నేషనల్ పార్క్, సిద్ధివినాయక ఆలయం, నెహ్రూ ప్లానిటోరియం, వీరమాత జిజాబాయి భోసలే జూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ వాస్తు సంగ్రహాలయ, తాజ్ హోటల్ వంటి పలు ప్రదేశాలను వెళ్లవచ్చు.

బెంగుళూరు: టెక్ ఉద్యోగులతో నిండిపోయిన బెంగుళూరులో కూడా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ప్రకృతి అందాలు, ఆహ్లాదకరమైన వాతావరణం మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాయి. ఇక్కడ మీరు బెంగుళూరు ప్యాలెస్, లాల్‌బాగ్ బొటానికల్ గార్డెన్, కబ్బన్ పార్క్, విధాన సౌధ, అనేక హిల్ స్టేషన్లు, ఉల్సూర్ సరస్సు, ఇస్కాన్ టెంపుల్‌ను కూడా సందర్శించవచ్చు.

కోల్‌కతా: ఆగస్టు నెలలో కోల్‌కతా ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. మీ పర్యటనలో భాగంగా కలకత్తా నగరంలో మీరు

హౌరా బ్రిడ్జ్, ఈడెన్ గార్డెన్స్ స్టేడియం, విక్టోరియా మెమొరియల్ హాల్, నేతాజి భవన్, రాగూర్ హౌస్ వంటి పలు ప్రదేశాలను సందర్శించవచ్చు. ముఖ్యంగా కలకత్తా కాళీ మాతను మీరు దర్శించవచ్చు.

విశాఖ రైల్వేజోన్ ఉన్నతాధికారులతో వివిధ రైల్వే అభివృద్ధి పనులపై బిజెపి ఎంపీ జీవీఎల్ సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారు ఇటీవల పార్లమెంటు నుండి ఈస్ట్ కోస్ట్ రైల్వే యూజర్స్ కన్సల్టెటివ్ సభ్యునిగా నియమితులైన నేపథ్యంలో కొత్తగా ఇటీవల వచ్చిన రైల్వే డిఆర్ఎం (%ణ=వీ%) సౌరబ్ ప్రసాద్ మరియు ఇతర ఉన్నతాధికారులతో విశాఖలోని వివిధ రైల్వే సంబంధిత సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

గతవారం విశాఖ రైల్వే స్టేషన్ను సందర్శించి అక్కడ వివిధ సమస్యలను పరిశీలించి వాటిపై వివరణ కోరిన నేపథ్యంలో వాటికై వివరణ ఇచ్చే నిమిత్తం ఉన్నతాధికారులు శ్రీ జీవీఎల్ తో ఈరోజు సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో ప్రముఖంగా, కేంద్రం ప్రతిష్టాత్మకంగా సుమారు 450 కోట్లతో చేపట్టిన విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. 'అమృత్ భారత్' పథకం క్రింద సుమారు 70 కోట్లతో అధునికరణ చేపడుతున్న సింహాచలం, దువ్వాడ, కొత్తవలస వంటి రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై చర్చించారు.

వారణాసి, బెంగళూరులకు విశాఖ నుండి ప్రస్తుతం నడుస్తున్న రైళ్ళను క్రమబద్ధీకరించే విధంగా ప్రతిపాదనలను రైల్వే బోర్డుకి పంపినట్లయితే తాను వాటిని సాధించేందుకు ప్రయత్నిస్తానని జీవీఎల్ తెలియచేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే నుండి ఇంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల నిమిత్తం తీసుకున్న భూమికి బదులుగా రైల్వేలకు బదలాయించల్సిన 52 ఎకరాల భూమి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శించడం నూతన రైల్వే జోన్ కు అవసరమైన నిర్మాణాలు చేపట్టడంలో అలసత్వం అవడానికి ప్రధాన కారణమని ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు జీవీఎల్ కు తెలియజేశారు. దీనిపై జీవీఎల్ స్పందిస్తూ తాను ఈ విషయమై సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా తెలియజేసారు.

విశాఖ నుండి బయలుదేరే ప్రతి రైలుకు జనరల్ బోగీల సంఖ్య పెంచడానికి గల పూర్తి అవకాశాలను పరిశీలించవలసినదిగా జీవీఎల్ కోరారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జీవీఎల్ నూతన డిఆర్ఎం మరియు ఇతర అధికారుల దృష్టికి తీసుకురాగా వీటన్నిటినీ కూలంకషంగా పరిశీలించి త్వరలో ఆయా సమస్యలను పరిష్కరిస్తామని డీఆర్ఎం హామీ ఇచ్చారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు,ఓటరు లిస్టు వెరిఫికేషన్,పార్టీ బలోపేతం,సంక్షేమ పథకాలు అమలుతీరుపై శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజని & ఈశ్వర రావు,కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,సారిపిల్లి గోవింద్, పి.ఉషశ్రీ,వి.ప్రసాద్,రెయ్యి వెంకట రమణ,బర్కత్ అలి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు పైడి రమణ,కె.పి రత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి, కె.వెంగళరావు, బులుసు జగదీశ్,డైరెక్టర్లు పైడి శ్రీను, యస్. రవికుమార్, నూకరాజు, ప్రసాద్, ఐ.రవికుమార్,దిడ్డి రమేష్, JCS మండల కన్వీనర్ మురళీ(క్రిష్ణారెడ్డి, అమర్ రెడ్డి,సీనియర్ నాయకులు బలిరెడ్డి గోవింద్, చిరంజీవి,కర్రి రామారెడ్డి,హాబీబ్,బల్లా శ్రీను, గురువోజ, రాఘవులు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా పర్యాటక సంస్థ సిల్వర్ జూబిలీ మహోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన కంప్యూటర్ శిక్షణ సంస్థ విసి టెక్ మరియు టాలెంట్ కంప్యూటర్స్ వారి ఆధ్వర్యంలో విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణ లో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి చేతులమీదుగా ప్రముఖుల మధ్య ఉరోజు స్థానిక ప్రముఖ హోటల్ లో " సిల్వర్ జూబిలీ మహోత్సవం 2023 " అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ సిల్వర్ జూబిలీ మహోత్సవం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం రోజున జరపడం ఎంతో ఆనందదాయకమని, విశాఖ పర్యాటకులకు సరికొత్తకానుక సిల్వర్ కాయిన్ విడుదల చేశామని త్వరలో ఇన్స్టిట్యూట్ ఫర్ ట్రావెల్ అండ్ టూరిజం డెవలప్మెంట్ అండ్ రీసెర్చ్ ఆన్ డిజిటల్ టూరిజం అకాడమీ ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణిగారి చేతులమీదుగా ఎంతోమంది ప్రతిభ కలిగిన ప్రతిభ పురస్కారాలను టాలెంట్ టకాస్ అవార్డు 2023 , సేవ పురస్కారాలను గ్లోబల్ ఎక్సెస్స్ అవార్డు 2023 లను పలువురు మహానుభావులు కి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్ , పాటలు , క్లాసికల్ జరిగాయి. ఈ కార్యక్రమం లో డాన్స్ మాస్టర్ మధు బృందం , నాట్యమండలి టీచర్ బిందు బృందం, ఇండియన్ బడల్ సింగర్ శశి బృందం , ఎంతోమంది చిన్నారులు పాల్గొన్నారు . ముఖ్య అతిధులు నరవ ప్రకాశరావు , రామేశ్వరి అక్క , చదలవాడ హరిబాబు , డాక్టర్ కిషోర్ కుమార్ , సీఈఓ సీత రామ స్వామి , ఎడిటర్ నీరజ , హీరో ఆదిత్యభూషణ్, చైతన్య, డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ఆఫీస్ ఇంచార్జి లావణ్య , అడ్మిన్ సత్య వాణి ఇతర సభ్యులు హాజరయ్యారు.

పోలీస్‌శాఖ వారు భద్రత కల్పించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ బిసి సంక్షేమ సంఘం, రాష్ట్ర కార్యాలయం , ఎన్ఏడీ జంక్షన్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి డా నమ్మి అప్పలరాజు యాదవ్, మొల్లి సన్నిబాబు యాదవ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం మాదుగుల నియోజకవర్గం అధ్యక్షులు , కీలాడి అప్పలరాజు జాతీయ బిసి సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, లొడగల రమేష్ భీమిలి నియోజకవర్గం , కాళ్ళ ఆనంద్, ఉప్పిలి కనకరాజు, హరిహర సుదన్, గారి రామకృష్ణ బిసి సంఘం నాయకులు చేస్తున్న ఖండన ఏమనగా భారత

చైతన్య యువజన పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న బోడె రామచంద్ర యాదవ్ గారి పై నేటి ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నారు, రేణిగుంట ఎయిర్పోర్ట్ నుంచి ఆయన వెళుతుండగా పోలీస్ బలగాలతో అన్నను ఎక్కడబడితే అక్కడ అడ్డుకొని ఇబ్బందికి గురి చేస్తున్నారని అలాగే పుంగనూరు ఆయన వెళ్తున్న దారిలో ఎక్కడికక్కడ కరెంట్ కట్ చేసి చేసి మానసికంగా ఇబ్బంది కు గురి చేస్తున్నారని , మళ్లీ ఆయనపై ఏదో అగాయిత్యానికి స్థానిక మంత్రి ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తూ మా ప్రియతమ నాయకుడు కు పోలీసులు రక్షణ కల్పించవలసిందిగా కోరారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.